బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సరియల్లు, విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగులబొమ్మలు, పిల్లలను, పెద్దలనురంజింప చేసే 'బాలరంజని' తప్పక చదవండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – శనివారం – 21-6-1986 – సంపుటం: 73 – సంచిక: 79 – పుటలు: 8 – వెల: 70 పైసలు – HYDERABAD EDITION

అవును
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
తలనొప్పి, కళ్ళ, పంటిపై, ఒళ్ళనొప్పులకి వెంటనే పోగొడ్తాయి

దేశాయ్ కమీషన్ నియామకానికి పంజాబ్ తిరస్కృతి

చండీఘడ్, పంజాబ్ ప్రాంతాల పరటా జూలై 15కు వాయిదా

న్యూఢిల్లీ, జులై 20:

ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా విజ్ఞప్తిపై చండీఘర్, పంజాబ్ ప్రాంతాల పరటా జూలై 15కి తాత్కాలికంగా వాయిదా పడింది.

దేశాయ్ కమీషన్‌ను తిరస్కరించడంలో శ్రీ బర్నాలా వైఖరిని పంజాబ్ మంత్రివర్గం ఆమోదించింది.

రేపు పంజాబ్‌కు బదలాయింపే చండీఘర్‌కు బదులుగా పంజాబ్‌నుండి హర్యానాకు యిచ్చే 70వేల ఎకరాల ప్రాంతాన్ని నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లా కమీషన్ అధ్యక్షుడు వాసు శ్రీ డి. ఎ. దేశాయ్‌ని నియమించింది. అయితే ఈ నియమకాన్ని పంజాబ్ ప్రభుత్వం తిరస్కరించింది.

దీంతో ఈ ప్రాంతాల పరటా సమస్యపై ప్రతిష్టంభన ఏర్పడింది. అంతా అగమ్యగోచరంగా తయారైంది.

సమస్యను పరిష్కరించేందుకు తుది ప్రయత్నంగా శ్రీ బర్నాలా నేటి రాత్రి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకున్నారు.

భారత ప్రధానన్యాయమూర్తిని సంప్రతించి, అయన సిఫారుసుపైనే శ్రీ దేశాయ్‌ని ప్రభుత్వం నియమించింది.

ఉన్నతస్థాయి జుడీషియల్ అథారిటీ (కమీషన్) గా నియమితులైన శ్రీ దేశాయ్‌ని రేపు మధ్యాహ్నంలోగా నివేదికను సమర్పించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం కోరింది. శ్రీ దేశాయ్ తన పనిని వెంటనే ప్రారంభించారు.

రెండు రాష్ట్రాలమధ్య రూపాగాల పరిష్కారాలు సంబంధించి రాష్ట్రపతి పంపే సమస్యలు కాసంపై తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు రేపు మధ్యాహ్నం రెండు రాష్ట్రాల శాసనసభలను సమావేశపరచవలసిందిగా ముఖ్యమంత్రులు శ్రీ బర్నాలా, శ్రీ బన్సీలాల్‌ను కేంద్రం కోరింది. శాసనసభలు తమ అభిప్రాయాలను వెల్లడించిన వెంటనే రాష్ట్రపతి అర్థివెన్నుడు జారీచేయవచ్చునే దీనితో కేంద్ర ప్రభుత్వం వుంది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి లా కమీషన్ అధ్యక్షుడు వాసు శ్రీ డి. ఎ. దేశాయ్‌ని నియమించింది. అయితే ఈ నియమకాన్ని పంజాబ్ ప్రభుత్వం తిరస్కరించింది.

ఆ అంతకుముందు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా ప్రధాని శ్రీ రాజీవ్‌కు రాసిన లేఖను శ్రీ బల్వంత్‌సింగ్ పత్రికలవారికి విడుదలచేశాడు.

వెంకట్రామయ్య కమీషన్ తీర్పును అసెంబ్లీ నిరాకరించింది. తర్వాతి పంజాబ్, హర్యానా బదలాయింపవలసిన నిర్దిష్ట ప్రాంతాలను నిర్ణయించకుండా కమీషన్ పేరుతో అమలుజరపలేమని శ్రీ బర్నాలా తమ లేఖలో తెలియజేశారు. 30 గ్రామాలు హిందీ మాట్లాడే 45 వేల ఎకరాల ప్రాంతంగా కమీషన్ గుర్తించడం చాలదని అసెంబ్లీ భావించిందని. తక్కిన 25 వేల ఎకరాల ప్రాంతాన్ని గుర్తించడాన్ని పరిశీలించేందుకు, యిందుకు మరో కమీషన్‌ను వేయాలని అన్నారు.

అయితే 25వేల ఎకరాల ప్రాంతాన్ని గుర్తించడంలో ఆలస్యాన్ని చండీఘర్‌ను పంజాబ్‌కు బదలాయించడానికి అడ్డుకావిన్నారాదన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానిని కోరారు. రెండు రాష్ట్రాలమధ్య సరిహద్దుల పరిష్కారాలకు వెంటనే మరొక కమీషన్‌ను నియమించాలని కోరారు.

కేంద్రం వివరణ

పలుమార్లు కోరినప్పటికీ 70 వేల ఎకరాల ప్రాంతాన్ని పంజాబు ప్రభుత్వం నిర్దేశించలేక పోయిందని, గత్యంతరం లేక ఈ సమస్యను న్యాయ దేశాయికి నివేదించవలసి వచ్చిందని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

ఇప్పటికైనా మించిపోయిందిలేదని, హర్యానాకు యిచ్చే ప్రాంతాన్ని నిర్దేశించేందుకు పంజాబ్ ప్రభుత్వం సిద్ధపడితే ఈ విషయాన్ని రాష్ట్రపతి పరిశీలించేందుకు కేంద్రం సుముఖంగావుందని ఆయన చెప్పారు.

ముందు జాగ్రత్త చర్యలు

పంజాబ్‌లో చండీఘడ్ విలీనానికి ముహూర్తం దగ్గరపడటం, హర్యానాలో రేపు 'నిరసనదినం' పాటించాలని ప్రతిపక్షాలు పిలుపివ్వడం వంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా ఈ రెండురాష్ట్రాలతో పాటు, పొరుగునవున్న హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్‌లలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

ఇవ్వాళ రాత్రి పదిగంటలనుంచీ రేపు సాయంత్రంఆరుగంటలవరకూ రాష్ట్రంలో నడిచే ప్రయాణీకుల బస్సులన్నింటినీ హర్యానా ప్రభుత్వం నిలిపివేసింది. అక్కడినుండి ఇతర రాష్ట్రాలకు వెళ్ళే ఇతర బస్సులనుకూడా రద్దుచేశారు.

కలైడో స్కోప్

వానవచ్చే, వానవచ్చే!
మా నియోజకవర్గానికి వాన వచ్చే, నాకు పేరు ప్రతిష్టలు తెచ్చే!!

భారత్ బౌలర్ల ప్రళయ తాండవం

లీడ్స్, జూన్ 20

భారత్ ఇంగ్లాండ్‌ల మధ్య గురువారం ఇక్కడ ప్రారంభమయిన రెండో క్రికెట్ టెస్ట్ మ్యాచ్ రెండవరోజున భారత బౌలర్లు ఇక్కడ్కుడిగా విజృంభించడంతో గట్టెక్కి తిప్పుకోలేని ఇంగ్లాండ్ 102 పరుగులకే మైదానం వదిలింది.

అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి పట్లు పాలో అన్ మాత్రం తప్పించుకో గల్గింది.

పిన్న 235 పరుగులకు 8 వికెట్లు కోల్పోయిన భారత్ ఇట్లు ఇవ్వాళ 272 పరుగులకు ఆలౌట్ అయింది. వెంటనే బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 పరుగులకు మొదటి వికెట్టు నష్టపోవడంతో మొదలుపెట్టి 41 పరుగులకు 5 వికెట్లు 102 పరుగులకు మొత్తంగా 8 వికెట్లు పోగొట్టుకున్నది.

భారత్ ఇట్టులో మున్నెన్నడూలేని విధంగా రోజర్ బిన్నీ విశ్వరూపం ప్రదర్శించి 13 ఓవర్లలో 5 వికెట్లు పడగొట్టాడు. మదన్‌లాల్‌కూడా 11 ఓవర్లలో 3 వికెట్లు తీసుకున్నాడు. కపిల్, రవిశాస్త్రి చెరో వికెట్ తీసుకున్నారు.

నేడు రెండవ రోజున ఆటముగిసే సమయానికి భారతజట్టు తమ రెండో బ్యాటింగ్‌లో ఐదు వికెట్లు నష్టానికి 70 పరుగులు చేసింది.

టాంక్ బండ్‌పై విగ్రహాలకు ఒప్పుకోము: మేయర్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 20

ప్రముఖులయిన తెలుగు వారి విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై నెలకొల్పదలచిన రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతించలేదనీ, ఆ పథకాన్ని తాము ఆపివేయిస్తామనీ నగర మేయర్ శ్రీ ప్రకాశరావు స్పష్టం చేశారు.

హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్ ఇవాళ ఏర్పాటు చేసిన ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో శ్రీ ప్రకాశరావు మాట్లాడుతూ పై విషయాన్ని వెల్లడించారు. ఈ పథకాన్ని ఆపి వేయటానికి పోలీసుల సహాయం తీసుకుంటారా అని ఒక విలేకరి ప్రశ్నించగా నగర పోలీసులు నాకు సహకరిస్తారనే అనుకుంటున్నా" అని జవాబిచ్చారు.

ఆ విగ్రహాల కోసం వెచ్చించే రెండు కోట్ల రూపాయలను మురికి వాడల అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం వెచ్చిస్తే బాగుంటుందని ఆయన సూచించారు.

నగరంలోని హోమ్‌సైన్స్ కాలేజీ ముందు దివంగత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహాన్ని నగరపాలక సంస్థ నెలకొల్ప దలచిందనీ, అయితే దీనికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోలేదని ఆయన పేర్కొన్నారు.

ఈ మేరకు వచ్చే సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తామనీ, నవంబర్ 19న విగ్రహ ప్రతిష్ఠాపనకై శంకుస్థాపన చేయవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీని కోరుతూ ఒక లేఖరాశామని ఆయన తెలిపారు.

అత్యంత ప్రముఖ వ్యక్తులు ఎవరైనా రాబోయేప్పుడు ప్రోటోకాల్ నిబంధనల మేరకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పే వారిలో మేయర్‌కు మూడవ స్థానం కేటాయించబడిందనీ గవర్నర్, ముఖ్యమంత్రుల తర్వాత స్థానం మేయర్‌దేనని శ్రీ ప్రకాశరావు వివరించారు.

కార్పొరేషన్‌కు ప్రజాప్రతినిధులు ఎన్నికయినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాటి నిధులను విడుదల చేయలేదని ఆయన ఆరోపించారు.

భగవత్ రూపా అజాద్ అనుచిత వ్యాఖ్యలు: చంద్రబాబునాయుడి ప్రతివిమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 20

బడాయిన పడిన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను చక్కదిద్దేందుకు ఇక్కడికి వచ్చిన ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ భగవత్ ఝా ఆజాద్ తెలుగు దేశం పార్టీని, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్.పై అనవసర విమర్శలుచేయడం ఆయన స్థాయికి తగనిదని తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు విమర్శించారు.

శ్రీ చంద్రబాబునాయుడు శుక్రవారం గండిపేటలోని పార్టీ కార్యాలయంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఎమ్మార్వో పీఠి, గిడాయిత్తీ ప్రభావంపడేమంటలు అసక్తి ఉన్నా, గత రాజ్యసభ ఎన్నికలలో అవినీతికి పాల్పడి క్రాస్ ఓటింగ్‌చేసిన తనపార్టీ శాసన సభ్యులపై చర్యతీసుకోవాలని సవాల్ చేశారు.

ఇట్లు తగలబడుతుంటే అది చూసుకోకుండా శ్రీ భగవత్ ఝా ఆజాద్ తన అనవసర విమర్శలు తప్పివుచ్చుకోవడానికి తెలుగు దేశం పార్టీని, ముఖ్యమంత్రిని విమర్శించడం గర్హనీయమని ఆయన అన్నారు.

రాష్ట్రం తీవ్రకరువుతో సతమతమవుతుంటే, కేంద్ర సహాయాన్ని రాష్ట్రం కోరకా పట్టుకోకుండా ఇంతవరకు సయోధ్యైన సాయం చేయకపోగా ఆ పార్టీ నాయకులు ఇక్కడికివచ్చి తమ పార్టీపై విమర్శల వర్షం కురిపించడం కొదనీయమని ఆయన అన్నారు.

"శ్రీ ఆజాద్ మాట్లాడి నటువంటి మాటలు నేను మాట్లాడిన, అది సర్వత్ర కాదు, ఒక రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ రాష్ట్ర అభివృద్ధిగూర్చి మాట్లాడితే బాగుంటుంది. నేను అయన మాదిరి మాట్లాడిన". అని శ్రీ చంద్రబాబు నాయుడు అన్నారు.

గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ రాజేశం

గౌడ్ ఎగ్జిక్ చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పును గూర్చి ఒక విలేకరి అడిగగా అయన సుప్రీంకోర్టుకి అప్పీలు చేశారని ఆ కోర్టు యిచ్చిన తీర్పును తరసావహస్తామని శ్రీ నాయుడు సమాధానమిచ్చారు.

రాష్ట్రంలోని 1104 మండలాలు, 80 పురపాలక సంఘాలు, 3 నగరపాలక సంఘాలలోని వార్డులలో పార్టీ సాధారణ సభ సమావేశాలు జూలై 1 నుండి 10 వరకు జరుగుతాయని శ్రీ నాయుడు చెప్పారు. రాష్ట్ర కార్యాలయంనుంచి నియుక్తులైన 137 మంది పర్యవేక్షకుల ఆధ్వర్యంలో తన ఈ సమావేశాలు జరుగుతాయి.

ఈ పర్యవేక్షకులు 11 వ తేదీన తిరిగి హైదరాబాదు వస్తారు. మండల వారీ పార్టీ శాఖల కార్యక్రమాలపై రాజకీయ నివేదికలను ఈ పర్యవేక్షకులు సమర్పిస్తారని. పరిగి నియోజకవర్గంలో పార్టీ మండల కార్యవర్గాలను పునర్ నిర్మిస్తామని ఆయన తెలిపారు.

ప్రభుత్వం ప్రజాభ్యుదయంకోసం చేపట్టిన కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలద్వారా ప్రజలకు తెలియజేసి, వారిలో చైతన్యం తీసుకురావాలన్నదే తమపార్టీ ప్రధాన లక్ష్యమనీ, పార్టీకి చెందిన వివిధ రకాల కార్యకర్తలకు ఇచ్చే శిక్షణ నిరంతరం జరిగే కార్యక్రమమేకప్పు, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చేపడ్డకావని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే తమ పార్టీ 14 అంశాల కార్యక్రమాన్ని ఇచ్చిందనీ, వచ్చే నెలలో మొక్కలనాటే కార్యక్రమం ఆ తర్వాత అవినీతి వ్యతిరేక ఉత్సవం ప్రారంభించనున్నదనీ ఆయన చెప్పారు.

ఈ నెల 23న విజయవాడలో, 24న విశాఖపట్టణం జిల్లాల పార్టీ కార్యకలాపాలను తాను సమీక్షిస్తానని ఆయన చెప్పారు.

బెర్రిస్టులకు 9 మంది బలి

చండీఘర్, జూన్ 20

పంజాబ్, హర్యానాలలో రేపు మధ్యాహ్నం వరకూ జరుగనుండగా ఇవాళ పంజాబ్‌లో బెర్రిస్టులు తమ కార్యకలాపాలు ఉధృతం చేశారు. కనీసం 9 మందిని కాల్చివేసారు. మరణించిన వారిలో 5 గురు ప్రభుత్వ ఉద్యోగులు ఒక ఎస్. ఐ. వున్నారు.

అమృతసర్ జిల్లా గోల్వారాలో ఇద్దరు బెర్రిస్టులు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకార్యాలయంలోకి చొరవడి కాల్పులు జరపగా ఒక వుద్యోగితో సహా ఐదుగురు మరణించారు. శుక్రవారంసాయంత్రం ఈ సంఘటన జరిగింది.

జలంధర్ జిల్లా నవాషహర్ పట్టణంలో బెర్రిస్టులు జరిపిన కాల్పులలో 12 మంది గాయపడ్డారు. అ పట్టణంలో విరవధిక కర్ఫ్యూ విధించారు.

హిందూ శివసేన నాయకులపై బెర్రిస్టులు కాల్పులు జరిపగా ఆయనతప్పించుకున్నారు. కాల్పులు జరిపి ఒక బెర్రిస్టును గాయపరిచారు.

బాటిండాలో శుక్రవారం ఉదయం కొందరు బెర్రిస్టులు పంజాబ్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గుర్దేవ్‌సింగ్‌ను కాల్చివంపివెళ్లు అధికార వార్తలు తెల్పుతున్నాయి.

శ్రీశైలం ఎడమకాల్వ క్రింద లిఫ్ట్ ఇరిగేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 20:

శ్రీశైలం ఎడమ కాల్వ ప్రాజెక్టుకు సంబంధించి ముందుగా లిఫ్టు ఇరిగేషన్ పథకాన్ని చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అధ్యక్షతలో నిన్న జరిగిన ఇరిగేషన్ శాఖ సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, చిన్న తరహా నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

సామీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు గురించి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి విలేఖరులకు వెల్లడి చారు. లిఫ్టు ఇరిగేషన్ పథకం చేపట్టడంవల్ల పల్లాండజిల్లాలో ఈ సమస్యను నాలుగేళ్ళలో పరిష్కారానికి నివేదించడానికి మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘ సమావేశం తీసుకుంది. ప్రధాని శ్రీ రాజీవ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశం వెంకట్రామయ్య కమీషన్ నివేదిక అమలుకు సంబంధించిన పరిస్థితిని సమీక్షించింది.

అయితే దానికి వ్యా. దేశాయ్ కి నివేదికను పరటరపవలసిన వుందని అధికార ప్రతినిధి చెప్పారు.

హర్యానాకు బదలాయించవలసిన 70 వేల ఎకరాల పంజాబ్ ప్రాంతాన్ని నిర్దేశించేందుకు వ్యా. దేశాయ్ తనకు పరిధిలేదని తోచిన పద్ధతిని రూపొందించుకుంటారు.

వెంకట్రామయ్య నివేదికతోపాటూ సమస్యకు సంబంధించిన రికార్డులన్నీ, ఇతర వివరాలన్నీ శ్రీ దేశాయ్ ముందు వుంచుకున్నాడు.

వెంకట్రామయ్య కమీషన్ నివేదిక, పిన్న పంజాబ్ అసెంబ్లీలో తర్కలక్ష్యాన్ని ఈ సమస్యను నాలుగేళ్ళ పరిష్కారానికి నివేదించడానికి మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘ సమావేశం తీసుకుంది. ప్రధాని శ్రీ రాజీవ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశం వెంకట్రామయ్య కమీషన్ నివేదిక అమలుకు సంబంధించిన పరిస్థితిని సమీక్షించింది.

పంజాబ్ అసెంబ్లీ తర్కలను గమనించింది.

నమ్మకద్రోహం: పంజాబ్ ప్రభుత్వ అగ్రహం

వ్యాయమూర్తి శ్రీ దేశాయ్ నియామకాన్ని తిరస్కరిస్తూ "ఇది పన్నుకద్రోహం, న్యాయవ్యవస్థను అవహాస్యం పాలు చేయడమే" అని పంజాబ్ ఆర్థిక మంత్రి శ్రీ బల్వంత్‌సింగ్ తమ ప్రభుత్వ ఆగ్రహాన్ని వెల్లడించారు.

మాత్యా కమిషన్‌కు 6 మాసాలు, వెంకట్రామయ్య కమిషన్‌కు రెండునెలల 10 రోజుల వ్యవధి పట్టినప్పుడు జ్యుడిషియల్ అథారిటి ఏడుగురు 12 గంటలలో 70వేల ఎకరాల ప్రాంతాన్ని గుర్తించి నిర్ణయం చేయగలదని ఆయన ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన అడికాడులు, పార్టీలుచెప్పే వాదోపవాదాలు జుడిషియల్ అథారిటి వినవలసి వుంటుందని, అలాంటప్పుడు యింత కక్కుపన వ్యవధిలో న్యాయ దేశాయ్ తన నివేదిక ఎలా చేయగలరని శ్రీ బల్వంత్ సింగ్ అన్నారు.

ఎక్సైజ్ సుంకాల్లో మరికొన్ని రాయితీలు

న్యూఢిల్లీ, జూన్ 20

ఎలక్ట్రానిక్స్, మరికొన్ని ఇతర పరిశ్రమలకు ఇటీవలనే రాయితీలను ప్రకటించిన ఆర్థిక మంత్రి, ఇప్పుడు శీతలీకరణ యంత్రాల భాగాలు కొన్నింటిపై ఎక్సైజు సుంకాన్ని చెప్పుకోదగినంతగా తగ్గించారు. ఎగుమతి, దిగుమతి బాంకు మరలి ఆర్థిక సహాయం పొందేందు "బిల్స్ అఫ్ ఎక్స్‌ఛేంజ్"పై స్టాంపు డ్యూటీని కూడా తగ్గించారు.

ఆర్థికమంత్రి శ్రీ వి. పి. సింగ్ బిలేకడం గోష్టిలో ఈ విషయం ప్రకటిస్తూ, ఈ రాయితీలవల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గబోదని, నిజానికి పెరుగుతుందని అన్నారు.

రిఫ్రిజిరేటింగ్ఎయిర్‌కండిషనింగ్ యంత్రాలలో కొన్ని భాగాలపై 60శాతం వరకు ఎక్సైజు సుంకం వున్నదని దీనిని 40శాతానికి తగ్గిస్తున్నామనిఆయన చెప్పారు. ఈ తగ్గింపువల్ల రిఫ్రిజిరేషన్ యంత్రాలలో వివిధభాగాలపై ఎక్సైజు సుంకం పగటున 25శాతం వరకూ వుంటుంది.

ఎగుమతి దిగుమతి బాంకు నుంచి వాణిజ్యం నిమిత్తం డబ్బాలు తీసుకొనేవారు సమర్పించవలసిన బిల్స్‌అఫ్‌ఎక్స్‌ఛేంజ్ ప్రామిసరీనోట్లపై ప్రస్తుతం వున్న స్టాంప్ డ్యూటీని అయిదవంతు తగ్గిస్తున్నట్టు ఆర్థికమంత్రి చెప్పారు. ఇందువల్ల ఎగుమతి దిగుమతిదారులకు డబ్బు తీసుకునే సమయంలో ఖర్చు తగ్గుతుంది.

ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇండ్లలో వాడే రిఫ్రిజిరేటర్ల ధర తగ్గుతుందా అని విలేఖరులు ప్రశ్నించగా, ఎక్సైజు సుంకం తగ్గించబడిన భాగాలతో ఇండ్లలో వాడే రిఫ్రిజిరేటర్లలో కూడా ఉపయోగిస్తారని, అయితే రిఫ్రిజిరేటర్లకు మొద్వాట్ ప్రయోజనాలు వర్తిస్తాయి. కాబట్టి ఈ విషయం పరిశీలించవలసి వుంటుందని శ్రీ వి.పి. సింగ్ చెప్పారు.

రిఫ్రిజిరేషన్ అనేది శీతల గిడ్డంగులు ఐస్ ఫాక్టరీలవలెనే పారిశ్రామిక కార్యక్రమమని, వ్యక్తిగత పొదుపుకు కోసం ఇప్పుడు శీతలీకరణ యంత్రాల భాగాలు కొన్నింటిపై ఎక్సైజు సుంకాన్ని తగ్గించడం జరిగిందని అన్నారు.

కిరోసిన్ సబ్సిడీ

కిరోసిన్ సబ్సిడీ పథకాన్ని రద్దుచేయడం వల్ల పేదప్రజలకు కలిగే నష్టాన్ని పూడ్చేందుకు ఆ మొత్తాన్ని వారికి నగదుగా చెల్లించాలని ప్రతిపక్షాలు కోరాయి. ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఆర్థికమంత్రి చెప్పారు.

ఇరిగేషన్‌కు 500 కోట్లు?

ఇరిగేషన్ శాఖ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే సంవత్సరం ఈ శాఖ బడ్జెట్‌ను 500 కోట్ల రూపాయలకు పెంచే ప్రతిపాదనను పరిశీలన చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను 7వ ప్రణాళికలో పూర్తిచేయాలంటే 8 వేలకోట్ల రూపాయలు అవసరమని ఇందుకోసం సంవత్సరానికి 800 కోట్ల రూపాయలు బడ్జెట్‌ను కేటాయించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఇరిగేషన్ శాఖ పనితీరు గురించి వివరిస్తూ 1985-86లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద 24వేల హెక్టార్లకు నీటి సౌకర్యం కలిగించాలని లక్ష్యం నిర్ణయించుకుంటే అంతకు మించి అదనంగా 5 వేల హెక్టార్లకు సౌకర్యం కలిగించినట్లు ఆయన చెప్పారు.

ఇదేవిధంగా నిర్ణయించిన లక్ష్యమేరకు శ్రీరామసాగర్, వరదారా, తుంగభద్ర, హైలెవల్ కెనాల్ కింద నీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

(6 వ పేజీ చూడుడు)

500మంది సి.పి.ఐ. మహిళా కార్యకర్తల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 20

నేడు పనిబాలయం వద్ద ధర్నా చేస్తున్న 500 మంది మహిళా సి.పి.ఐ. కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు.

ప్రజా సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మహిళలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ధర్నా కార్యక్రమానికి నేడు చివరి రోజు. గత నాలుగురోజులుగా పి.పి.ఐ. కార్యకర్తలు ధర్నాచేస్తూ అరెస్టయిన విషయం విదితమే.

ఈ ధర్నాకు శ్రీమతి గుజ్జల సరళాదేవి, శ్రీమతి ప్రేమ పాలకు, శ్రీమతి రాజ్యలక్ష్మిలు నాయకత్వం వహించారు.

మాజీ సైనికోద్యోగులకై కొత్త మంత్రిత్వ విభాగం

న్యూఢిల్లీ, జూన్ 20

మాజీ సైనికోద్యోగుల సమస్యల పరిష్కారానికి రక్షణమంత్రిత్వశాఖలో కొత్త విభాగాన్ని నెలకొల్పారు.

మాజీ సైనికోద్యోగుల సమస్యల పరిష్కారానికి శ్రీ కె. పి. సింగ్‌దేవ్ నాయకత్వంలోని కమిటి చేసిన సూచనలు సత్వరం అమలు చేయడానికి, అమలు తీరు పర్యవేక్షణకు ఈ విభాగం కృషి చేస్తుంది.

భూగర్భ జలవనరుల వివరాలు తెలిపే అట్లాస్

హైదరాబాద్, జూన్ 20:

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని భూగర్భ జలవనరుల వివరాలు తెలిపే ఒకఅట్లాస్‌ను రాష్ట్ర సేద్యపునీటి వనరుల అభివృద్ధి సంస్థ రూపొందించింది.

జిల్లాకొక ఆదర్శ మండలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూన్ 20

ప్రతిజిల్లాలో ఒక రెవెన్యూ మండలాన్ని "ఆదర్శ మండలం"గా అభివృద్ధి జేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుప్రకటించారు.

జిల్లాకు ఒక మండలాన్ని ఎంపిక చేసి దానిని అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి పరచి, ఇతర మండలాలకు ఆదర్శ ప్రాయంగా తీర్చి దిద్దాలని సంకల్పించామనీ రంగారెడ్డిజిల్లాలోనిమొహినాబాదు మండలాన్ని ప్రప్రథమంగా ఆదర్శమండలంగా అభివృద్ధి చేసేందుకు గుర్తించడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇదే విధంగా మిగతా 22 జిల్లాల్లో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేయడం జరుగుతుంది.

తెలుగుదేశం పార్టీ మండల శాఖలు, పురపాలక సంఘాలు, నగరపాక సంఘాలలోని వాడుల సాధారణ సభ సమావేశాలకు నియుక్తులైన గండిపేటలోని తెలుగు విజయం కార్యాలయంలో శిక్షణ పొందిన పర్యవేక్షకుల సమక్షంలో శుక్రవారం ప్రారంభిస్తూ శ్రీ రామారావు పై విషయం చెప్పారు.

తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజెప్పి వారిలో చైతన్యం కలిగించాలనీ, అంతేగాక పార్టీ శాఖలు పార్టీ రూపొందించి కార్యక్రమాల అమలును పరిశీలించాలని ముఖ్యమంత్రి ఈ పర్యవేక్షకులను కోరారు. రానున్న మండలిక ఎన్నికలలో ఈ అవగాహన ఎంతయినా ఉపకరిస్తుందన్నారు.

పార్టీపరంగా రాజకీయ చైతన్యం, రాజకీయ చైతన్యం ద్వారా మండలిక అభివృద్ధి చేయడం తమ పార్టీ ఆదర్శమని ఆయన అన్నారు. మండలిక స్థాయిలో పార్టీని పటిష్టవంతమైన వ్యవస్థగా తీర్చిదిద్దుకోవాలని ఆయన హితవిచ్చారు.

ఆదునిక పరిపాలనావ్యవస్థలో రెవెన్యూ మండలం అధిక ప్రాధాన్యత కలిగి వుంటుందనీ, గతంలో ఎండదో మహాసభావుడు మండలిక విధానం ప్రవేశపెట్టాలనుకొని ఏ కారణాలవల్లనో అదిఅమలు చేయలేకపోయారనీ, దేశంలో మండలిక పరిపాలనా వ్యవస్థను ప్రవేశపెట్టిన కీర్తి తమ ప్రభుత్వానికే దక్కిందని హర్షధ్వానాలమధ్య ముఖ్యమంత్రి అన్నారు.

తెలుగుదేశం పార్టీ రూపొందించిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలను అమలుజరపేందుకు మండల స్థాయిలో పార్టీని పటిష్టంగా తీర్చిదిద్దుకోవాలనీ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పార్టీ కార్యకర్తలు కృషిచేస్తూ పార్టీ ప్రతిష్టను ఇనుమడింపచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వాణిజ్య బాంకుల సిబ్బంది సమ్మె

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 20:

ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు రాష్ట్రంలోని వేలాది మంది వాణిజ్య బ్యాంకుల సిబ్బంది నేడు సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల సిబ్బంది కోర్కెలకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా నేడు ఒకరోజు సమ్మె చేశారు.

రాష్ట్రంలోని 27 జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల సిబ్బంది గతనెల 5వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు. బాంకు వ్యవహారాల్లో సహకార సంస్థల రిజిస్ట్రార్ జోక్యాన్ని తగ్గించాలని వీరు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. రిజిస్ట్రార్ జోక్యాన్ని ప్రతిఘటిస్తూ బాంకు యూనియన్ గతంలో సుప్రీంకో

ది కొండవీడు ఎడ్యుకేషన్ సొసైటీ గుంటూరు వారిచే
నడుపబడుచున్న:

శ్రీ గొర్లహానిమిరెడ్డి & మెట్టుచినమల్లారెడ్డి జూనియర్ & డిగ్రీ కళాశాలలు

నల్లపాడు రోడ్డు, గుంటూరు-4.

1986-87 విద్యా సంవత్సరమునకు ది 12-6-86న రెండవ బడిన ఇంటర్ మీడియట్. B.A. B.Com మరియు B.Sc కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభింపబడినవి. ఇంటర్ మీడియట్‌లో అన్నిముఖ్యమైనకోర్సులు గలవు. ఒకేషనల్ కోర్సులు కూడా ఈ సంవత్సరము ప్రారంభింపబడును.

డిగ్రీ తరగతులలో ఇంగ్లీషు, పొలిటిక్స్. B,Sc కోర్సునందు మాథమాటిక్స్. ఫిజిక్స్. కెమిస్ట్రీ. బోటనీ. జూలాజీ పజ్జులు బోధింపబడును అర్హతగల అభ్యర్థులకుండి Consolidated pay మీద పనిచేయుటకు దరఖాస్తులు వెంటనే కోరబడుచున్నవి.

G.S.S.V. సుబ్బారెడ్డి M.A ప్రిన్సిపాల్. | B. సాంబిరెడ్డి M.A.B.L. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

జి.ఓ.ఆర్.టి. నం.973 టి.ఆర్ రెవి డిపార్ట్‌మెంటు
తేది: 31-10-85

దిగువ షెడ్యూలులో ఉదహరించబడిన భూమి మహబూబ్‌నగర్ జిల్లా కొస్గి మండలము కొస్గి గ్రామములో ఉన్నటువంటివి ప్రజోపయోగ కార్యములకు అనగా పెట్రోల్ ఎక్స్టెండింగ్‌కొరకు 1923. భూసేకరణ చట్టము క్రింద పనిచేయ బడ్డ యావన్మందికి తెలియజేయడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఇందు నిమిత్తం రెవిన్యూ డివిజనల్ అధికారి నారాయణపేట గారిని వారి నియుక్తిని. పదవ చట్టం, సెక్షన్ 4(2)లో చెప్పబడ్డ అధికారాలను వినియోగించుకొనుటకు అధికారమిచ్చియున్నారు.

సెక్షను 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఇందు నిమిత్తం రెవెన్యూ డివిజనల్ అధికారి నారాయణపేట గారిని కలక్టర్‌గారి పక్షమున నిర్వహించుటకు నిర్దేశించినారు.

షెడ్యూలు

జిల్లా: మహబూబ్‌నగర్ మండలము: కొస్గి గ్రామము: కొస్గి

స. నం.	భూమి పట్టాదారుని పేరు	అనుభవదారుని పేరు	భూమి విస్తీర్ణము
			పాగు లేక పీట
ఖుష్కి	నిర్మతి ఇనాం వ: నెం 1808	1) మానికొత్తి s/o అన్నాజాత్రి	ఎ గుం. 0-06
		2) పాయన్న s/o సర్వయ్య	
" "	1809	1) మానికొత్తి s/o అన్నాజాత్రి	0-18
		మొత్తం	ఎ 0-24గుం

(సం) ఎస్. హనుమంతరావు.
ప్రభుత్వ డిప్యూటి కార్యదర్శి.

తెలుగు సమాచారం CIPR No. 1970/Ad I/C2/86

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

నమూనా - 2 ఏ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కల్వకుర్తి గ్రామములో ఉన్నభూమి ప్రజాహితకార్యాలకు అంటే వ్యవసాయ మార్కెట్టు అభివృద్ధి నిమిత్తము అవసరమైన జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టం) 1923లో 38వ చట్టం 1 ద్వారా సవరించిన విధముగా భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు (1) ఉప విభాగంలోని నిబంధన మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరికి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు చట్టంలోని 4వ విభాగపు (2) వ ఉప విభాగము ద్వారా అభ్యమైన అధికారాలను వినియోగించేందుకు రాజస్వ ఉప మండలాధికారి, మహబూబ్‌నగర్‌కు ఆయన సిబ్బందికి, నివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 8 వ విభాగము(ఏ) ఉప విభాగము క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు రాజస్వ ఉప మండలాధికారి, మహబూబ్‌నగర్‌ను ఆ చట్టంలోని 3-ఎ విభాగం క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందు మూలముగా నియమిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: మహబూబ్‌నగర్ మండలము: కల్వకుర్తి గ్రామము: కల్వకుర్తి

భూమి నివరణ	యజమాని లేదా ఆక్రమణదారు పేరు	పేకరించబడనున్న విస్తీర్ణము
ఖుష్కి పట్టా	స. నెం. 11 వింతల వెంకటరెడ్డి, శివరాంరెడ్డి మరియు ఇతరులు	ఎ. గుం. 0-19
"	స.నెం.20 వింతల రాంరెడ్డి	0-20
"	స. నెం. 21 వింతల శివరాంరెడ్డి మరియు ఇతరులు	1-33
"	స. నెం. 29 శంకర్ ఖాన్ మరియు ఇతరులు	4-33
	(రెండు, బేసుమెంటు యుక్తముగా)	
	మొత్తము:	7-25

(సం) అసిస్టెంట్ కలెక్టర్,
మహబూబ్‌నగర్

తెలుగు సమాచారం CIPR No. 1985/Adl/C2/86

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: Sri Radha Krishna, Phones: 236992, 235867.

ఈరోజు రేడియో కార్యక్రమాలు

మ. 12.00 ఉపాధ్యాయశిక్షణ
12.45. 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమం
1.45 తుర్‌బాహార్
2.10 పాపమ్యూజిక్
2.45 చిమన్‌రావు
3.15 డిడిన్ కామెడీ షో
3.45 స్పైడర్‌మాన్
సా. 5.00 తెలుగు చలన చిత్రం

చట్టానికి వేయి కళ్ళు

కాకి కృష్ణ, జయసుధ, మాధవి, రావుగోపాలరావు, గిరిబాబు, శ్రీకాంత్, రాజబాబు, కాంతారావు, అల్లురామలింగయ్య, సూరన్ ప్రసాద్

7.30 వార్తలు
7.45 తలవ చిత్రం తడిబాలుబరాగం
8.00 భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య టెస్ట్‌లో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు బోటీ రెండవ రోజు ఆట విశేషాలు

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచారి
9.00 బుమియుడ్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 ఇంగ్లీషు తలవ చిత్రం
పేట్స్ అప్‌డిక్వాటీయర్ సెంటరీ
రాత్రి 11.10 నుండి 2.50 వరకు
3.0 నుండి 6.50 వరకు పెట్రోలో జరిగే ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీల ప్రత్యక్ష ప్రసారం.

కావలెను

ఇంగ్లీషు 4వతరగతి రూ700టు800 లెక్కలు. పోవలు 5నుండి 8వ తరగతి రూ 750టు 850 బోధించుటకు సమర్థత గల డిగ్రీ పాస్టు గ్రాడ్యుయేట్స్ కావలెను

విశ్వభారతి విద్యానికేతన్,
గుడివాడ. 521301

ఏజెంట్లు కావలెను

ప్రసిద్ధ సంస్థకు చెందిన ఉత్పత్తులు, ఇండియా, పాకిస్థాన్, విదేశీ మారకపు కమీషన్ పద్ధతిపై అర్హులు జిల్లా ఏజెంటు కావలెను. ఉత్తర, పశ్చిమ ప్రాంతాలు ఇంగ్లీషులోనే. Markanday Traders, Civil lines, Ludhiana-141001.

ఆంధ్ర పవిత్ర వారపత్రిక తప్పక చదవండి

కస్టమ్స్, ఎక్సైజ్ సుంకాలలో రాయితీలపట్ల హర్షం

హైదరాబాదు, జూన్ 20:

వైద్య పరికరాలు, కాటన్ కాస్, సైకిళ్లు, బ్యూబులు కాగితాలు, పేపరు బోర్డులు, పిప్పరమెంటే వంటి భాగాలు, చెప్పులకింద భాగాలుగా వినియోగించే రబ్బరు పదార్థాలు మొదలైన వాటిపై కస్టమ్సు డ్యూటీ 100 శాతం నుండి 60 శాతానికి తగ్గించి ఎక్సైజ్ డ్యూటీలో మినహాయింపు కేంద్రం ప్రకటించినందుకు రాష్ట్ర స్వయం ఉపాధి పారిశ్రామికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ జయప్రకాశ్ హర్షం వ్యక్తం చేశారు.

ఇదేవిధంగా వ్యవసాయ పనిముట్లు, గ్రామీణ, కాటీ గ్రామీణ ఉత్పత్తులకు కూడా ప్రోత్సాహం కల్పించాలని వారు కోరారు.

పరిశ్రమలు సమ్మేళనంగా నెలకొన్న జిల్లాలకు పారిశ్రామిక జిల్లాలని పేరు పెట్టి సబ్సిడీలు ఇవ్వడం లేదు. అట్లా కాకుండా ఒక మండలానికే తీసుకొని సబ్సిడీ ఇస్తే అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని దాని వల్ల ప్రాంతీయ విభేదాలు తొలగిపోతాయని, జిల్లా, బ్లాకు స్థాయిలను గణనలోకి తీసుకోకుండా మండలాలను పరిధిలోనికి తెచ్చి సబ్సిడీ కల్పించాలని అసోసియేషన్ సూచించింది.

గ్రామోదయ, స్వయం ఉపాధి పరిశ్రమలకు కేంద్రం పరోక్షం అందిస్తున్నందుకు సంతోషమే కాని ఈ పరిశ్రమలు భారీ పరిశ్రమల కాకిడికి తట్టుకోలేక పోతున్నాయి. భారీ పరిశ్రమలు ఈ రెండు వర్గాలు ఉత్పత్తిచేసే వస్తువులను తయారు చేసుకుంటూ మార్కెటింగ్ ఎక్కువయినా గ్రామోదయ స్వయం ఉపాధి సంస్థల వస్తువులనే ప్రజలు కొంటారు. వినియోగదారులకు ఈ విషయంలో తెలియనేర్పాలని, ప్రభుత్వరంగ సంస్థలు, అపీసులు ఈ వస్తువులనే కొనేటట్లు ప్రభుత్వం కట్టుబడి చేయాలని అసోసియేషన్ భావిస్తోంది.

పెద్ద పెద్ద పరిశ్రమలు పెట్టడం కంటె పంద పరిశ్రమలకు లైసెన్సులు ఇస్తే పరిశ్రమలు కాలుల ఎండుకు పనికాయి. ఏ పరిశ్రమనైనా స్థాపించదలచినప్పుడు సవాలక్ష విషయాలను అలోచనలోకి తీసుకోవాలి. ఒక ప్రాంతానికి కావలసిన పరిశ్రమనే నెలకొల్పితే మార్కెటింగ్ సమస్యలు తలయెత్తడానికి ఆస్కారం ఉండదు. జపాను, జర్మనీ, దేశాలు ఈ విధంగా చేస్తున్నాయి.

స్వయం ఉపాధి, గ్రామోదయ పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి డిపోజిట్లు ఏజెంటు మొదలయినవి మినహాయించాలి. మొదటి మూడేళ్ళవరకు పన్నులు వసూలు చేయకూడదు.

పారిశ్రామిక సమాచారాన్ని అందజేసే ఒక సంస్థను నెలకొల్పాలి. ఏ పరిశ్రమలు కావాలో ఆ సంస్థ తెలియజేస్తుంది. ఈ సంస్థే విద్యుచ్ఛక్తి, పెట్టుబడి మార్కెటింగ్ సమస్యలు మొదలయిన వాటికి గ్యారంటీ విలువయిన సహకారం అందజేస్తుంది. ఇటువంటి సంస్థ లేకపోవడం వల్ల చిన్న పరిశ్రమలు అతి త్వరలో మూత పడుతున్నాయి.

ఇటువంటి మా సలహాలు పరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే గ్రామోదయ, స్వయం ఉపాధి సంస్థలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా నవలోకి తీసుకోగలవని, ఒక ప్రాంతానికి కావలసిన పరిశ్రమనే నెలకొల్పితే యేషన్ అశిస్తోంది.

విదేశీ భారతీయులపట్ల ఎస్.బి.ఐ. శ్రద్ధ

హైదరాబాద్, జూన్ 20

స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)వారి ఆహ్వానంపై ఎన్. ఆర్. ఐ. (విదేశాల్లోభారతీయులు), మాజీ ఎన్‌ఆర్. ఐ. సమావేశంజరిగింది. రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో గల్ఫ్ దేశాలలో పనిచేసారు ఉండటంవిశేషం.

కష్టమర్ల కష్టసుఖాలను తెలుసుకోవడానికి బాంకువారు కష్టమర్ల సంబంధాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు మంది దాదాపుమంది సూచనలు చేశారు. బాక్స్ అడ్వయిజరీ సర్వీసు ఉండాలని, భాషాపద్ధుల వివరాలు పత్రికలు, టీవీ ప్రసారం చేయాలని, భారతదేశంలో జరుగుతున్న పంచుకునేవారిపై బాంకులలో ప్రవేశపెడుతున్న పథకాలపై బాంకులలో ప్రవేశపెడుతున్న కొత్త విధానాలపై ఒక బుక్లెట్ విదేశభారతీయులకు పంపాలని, పరిశ్రమలు స్థాపించాలనుకోవేవారికి సలహా విభాగం ఉండాలని, భారతదేశం తిరిగి వచ్చిన తరువాత సర్వీసింగ్ హోమ్, ఆస్పత్రి విద్యాలయాలకు ఆర్థిక సహాయం అందజేయాలని సలహాలిచ్చారు.

చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ పి. జి. కాకోస్కర్ స్వాగతం పలికారు. సలహాలకు సమాధానాలిచ్చారు. ఎక్స్‌ఎన్ఆర్. ఐ కార్యదర్శి శ్రీ మహ్మద్ మయుల్లా ఎస్. బి.ఐ పూనుకొన్న దీక్షకు మెచ్చుకున్నారు. సహాయక శ్రీ కె. ఎస్ పి ద్దికి అధ్యక్షత వహించారు. చీఫ్ రీజనల్ మేనేజరు శ్రీ వై. రాధాకృష్ణన్ వందన సమర్పణచేశారు. గజల్స్, శాస్త్రీయ సంగీతకారిణి శ్రీమతి జమీలాబానూ కార్యక్రమాన్ని సమాచార కర్తృత్వంగాపాడి సమావేశ కర్తలకు, సభ్యులకు ఆహ్లాదపరిచారు.

సి.పి.ఐ. సత్యాగ్రహం

మ్యాడేపల్లి, జూన్ 20

భారత కమ్యూనిస్టుపార్టీ ఎలమంచిలి నియోజకవర్గం మండల ఆఫీసు ముందు సత్యాగ్రహ కార్యక్రమం క్రింద సత్యాగ్రహంచేసిన 50 మంది కార్యకర్తలను అరెస్టుచేశారు. వారు పెద్ద ఊరేగింపుగా ఐదులుదేరి మండల ఆఫీసు ఎదుటగా సత్యాగ్రహానికి పూనుకొనగా పోలీసులు అరెస్టు చేశారు. నిరు రాష్ట్రప్రభుత్వానికి 12 సూత్రాల పూనికతో ప్రభుత్వం వెంటనే వాటిని అమలుచేసేందుకు పూనుకోవాలని వారు కోరారు. (కం)

సంఘాలు-నివేదికలు

కర్నూలు జిల్లా బస్సు పోర్టు సూపర్ కార్యవర్గం:

అధ్యక్షుడు: మహబూబ్ గౌస్. ఉపాధ్యక్షులు: హోజ మహ్మద్ ఇక్బాల్, కార్యదర్శి సత్యనారాయణ ఎస్. జాయింట్ సెక్రటరీ, అల్లా బక్ష్, మహ్మద్ పాషా, ఎడిమియా అబుల్ రజాక్, సయ్యద్‌మియా. కాజా ఖాన్, హుసేన్ ఖాన్. (కం)

డా చౌదరి కుమార్తె రాజశ్రీని కోర్టు విడుదల

బొంబాయి, జూన్ 20:

డా. ఎం. చౌదరి కుమార్తె రాజశ్రీని బస్సాపురకు వంపాలన్న ఆదేశాన్ని రద్దు చేస్తూ, ఆమెకు మెజారిటీ వచ్చే వరకు ఆమెను స్వేచ్ఛగా వదలి వేయాలని బొంబాయి హైకోర్టు తీర్పు చెప్పింది.

ఆమెను ఎత్తుకుపోయి, భర్తనని చెప్పుకుంటున్న బాలా సాహెబ్ ఖాంబే తన ఇల్లు భూమి ఆమె పేర వ్రాసి, రు 25 వేలు కోర్టులో డిపాజిట్ చేసిన పిమ్మట కోర్టుకు సంబంధంలేదని కూడా తీర్పులో ఉంది.

తులశమ్మ మృతికి కారణం

కనిగిరి, జూన్ 20

ఇక్కడికి 12 కి. మీ. దూరంలో బల్లినరెల్-వీర్లదిన్నె, మార్గమధ్యలో జరిగిన నిజమైన శ్రీమతి మార్తమ్మ దారుణ హత్య విషయం ఆంధ్రపత్రి- పాఠకులకు విదితమే.

ఈ హత్యవిషయమై మార్తమ్మతల్లి అక్క, అన్న ఈ విలేకరికి కలుసు కొని ఈ క్రింది కథనం తెలియచేశారు. ఇందులో వాస్తవమేమిటనేది అంతు పట్టటంలేదు.

హతురాలి మామకు ఆ గ్రామంలో కొంతమందితో తగాదాలు కలవని ఆ తగాదాల వలన మా అమ్మాయిని చంపి ఆ నేరం వారిపై రుద్ది తన కక్ష తీర్చుకోవచ్చునని పంతిల్లంతో హతురాలి మామ ఈ దారుణం చేసి ఉండవచ్చునని వారు అనుమానం వ్యక్తపరిచారు.

లేదా హతురాలి భర్త చిన్నయ్యతో అక్రమ సంబంధం గల శ్రీ మాటలు చిని ఈ దారుణం జరిపి వుండవచ్చు అని అనుమానానికి వారు అనేక కారణాలు చెబుతున్నారు. మేము నేరుగా "అద్దరోడ్డు" దగర జన్నుదిగి ఇంటికి వెళ్ళమని చెప్పినే: ఆతను జనసంచారం లేని రోడ్డుకు వెళుదుకుగాను ఒంటిపల్లెవద్ద జన్ను దిగటం. హత్యజరిగిన ప్రదేశానికి ఒంటిపల్లె దగ్గరలో ఉంటే దూరంగా ఉన్న వీర్లదిన్నెకు ఎందుకు వెళ్ళాడు?

దుండగులు ఆటకాయించి రాళ్ళతో కొట్టి చెంబుదిగా పారిపోయారని చెబుతున్నారు కదా? హతురాలి శవం మీద వేడుతో కోసిన గుర్తులు కలవు. ప్రక్కన బేర్లు కూడా పడి ఉన్నవి. మరి చిన్నయ్య చేతి వేళ్ళకు బేసు గాయాలు ఎందుకైనవని వారు అనుమానిస్తున్నారు. అందువలన చిన్నయ్య ఈ హత్యకు కారణం కావచ్చునని వారు తమ కథనంలో పేర్కొన్నారు.

ఈ హత్యకు కారణాలు ఏమైనది అధికారంగా తెలియటం లేదు.

ఈ కేసు విషయమై ప్రకాశం జిల్లా పోలీసు మూవరింపెండెంట్ శ్రీ యం.వి. కృష్ణారావు, కందుకూరి డి. వై. యస్. ఏ. శ్రీ ఎల్. కృష్ణమూర్తి పర్యవేక్షించారు. కనిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టరు శ్రీ ఎస్. వి. డి. వి. ప్రసాద్ ఈ కేసుకు సంబంధించిన వేర్పుల అచూకికై జరుపుచున్న ప్రత్యేక శ్రమ, కృషిని ప్రజలు అభినందిస్తున్నారు. (వి)

వెంట్రామయ్య నివేదిక: రిట్ కొట్టివేత

న్యూఢిల్లీ: జూన్ 20.

పంజాబ్, హర్యానాల మధ్య నదీజలాల పంపిణీ విషయంలో వెంట్రామయ్య తమీషను సమర్పించిన నివేదిక చట్టపరంగా చెల్లుబాటు కావడాన్ని సవాలు చేసూ దాఖలయిన రిట్ దరఖాస్తును సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

ఈ రిట్ పిటిషన్ దాఖలు ఉపసంహరించుకున్నట్లుగా సరిగ్గా కోర్టు దాఖలు కొట్టివేసింది.

తండ్రి కోర్టులో పెట్టిన కేసులో రాజశ్రీ కోర్టులో వాదించుకొనే హక్కు కూడా పొందింది.

రాజశ్రీ మేజరు అయినందున ఆమెపై బొంబాయి పిల్లల చట్టం కింద పెట్టిన కేసు చెల్లదని కూడా కోర్టు ఆదేశించింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

డ్రాఫ్టు డిక్లరేషన్

నెం. B7/5/86 K తేది 16-5-86

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కుమారి 8-26 ఎకరాల విస్తీర్ణం గల భూమి ప్రజాహిత కార్యములకు అంటే నివేశన స్థలముల కేటాయింపు నిమిత్తం అవసరమైయుందని, భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగముల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవెన్యూ అధికారి తిమ్మాపూర్ (LMD) ను నియమిస్తూ, ఆ భూమిని పేర్కొంటే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించబడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు ఆ చట్టంలోని 6 వ విభాగము క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. భూసేకరణ చట్టంలోని 17 వ విభాగపు (1) / (2) వ ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9 వ విభాగపు (1) వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదినుండి 15 రోజులు ముగిసిన మీదట/ తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందిగా కూడా ఆదేశిస్తున్నారు.

ఆ భూమి ప్లానును మండల రెవెన్యూ అధికారి తిమ్మాపూర్ (L.M.D.) కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయ పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా: కరీంనగరము మండలము: తిమ్మాపూర్ (L.M.D.)
గ్రామము: నేదునూరు

సర్వే నెం.	భూమి యొక్క వర్గీకరణ	పేకరించుటకు కావలసిన విస్తీర్ణము	అధీనము కలిగియున్నవారి పేరు
549/A	ఖుష్కి	1-03	కరివేద భూం రెడ్డి
			" మల్లారెడ్డి
549/B	"	1-04	" రాంరెడ్డి
			" బక్కారెడ్డి
549/E	"	2-07	" శ్రీ రాంరెడ్డి
549/F	"	2-06	పెంకల నారాయణరెడ్డి
			" బాల్‌రెడ్డి
			" పెద్ద నర్సింహారెడ్డి
			" చిన్న నర్సింహారెడ్డి
			" పెంకటరెడ్డి
549/G	"	1-03	కరివేద జోగారెడ్డి
			" వీరారెడ్డి
549/H	"	1-03	" మల్లారెడ్డి
		మొత్తము 8-26	

భూసేకరణ అధికారి మరియు మండల రెవెన్యూ అధికారి, తిమ్మాపూర్. (LMD)
[సం] జిల్లా కలెక్టరు, కరీంనగరము

తెలుగు సమాచారం CIPR No.1964/Ad-I/C2/86

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వారి కార్యాలయం
లాగింగ్ డివిజన్, కరీంనగర్

అమ్మకం ప్రకటన

ఆర్.సి.నెం. 796/86/S3 తేది: 11-6-1986

ఈ క్రింది తెలియచేయబడిన ప్రభుత్వ కలప డిపోల అవరణలో అమ్మకాలు మైన లాట్లుగా నిర్ణయించబడివున్న కలప అమ్మకం ఈ క్రిందచూపిన తేదీలలో డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, లాగింగ్ డివిజన్ కరీంనగర్ వారిచేగాని లేదా డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, లాగింగ్ డివిజన్, కరీంనగర్ వారిచే అధికారం మివ్వబడిన ఏ యితర అధికారిచేగాని ఈ దిగువ తెల్పిన తేదీలలో అమ్మబడునని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

క్రమ సంఖ్య	డిపో పేరు	సుమారు పరిమాణం	అమ్మకం తేది
1.	ప్రభుత్వ కలప డిపో భూపాలపల్లి	టేకు 120 సి.యు.మీ. వాన్-టేకు 699 " పాపు వుడ్ 100 " స్థంభాలు 19.042 సెంట్లు	2-7-1986 ఉ. 9 గం||కు
2.	ప్రభుత్వ కలప డిపో మహాదేవపూర్	టేకు 125 సి.యు.మీ. వాన్-టేకు 175 " తిమ్మింగోర్పు 10512 సెంట్లు	3-7-1986 ఉ 9 గం||కు

రెఫెరెన్సు నెం. 1/ఎల్/డి 1982.83 తేది 7-4-84నాడు తెలియచేయబడిన ఈ కార్యాలయపు అమ్మకం నోటీసు నిబంధనల ప్రకారం అమ్మకం నిర్వహించబడును.

గమనిక:— కలప యొక్క ఖచ్చితమైన పరిమాణం గురించి వివరాలను ఫారెస్టురేంజ్ ఆఫీసర్లు, భూపాలపల్లి, మహాదేవపూర్ వారిని పనివేళలందు సంప్రదించి తెలుసుకొనవలసును.

[సం] కె. రామ్‌మోహన్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్

తెలుగు సమాచారం 1956/Ad1/C2/86

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సాంకేతిక విద్యాశాఖ

1986-87 సంవత్సరానికు హైదరాబాద్, వరంగల్‌లలో గల ప్రభుత్వ గర్ల్స్ వొకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లకు పరియు గవర్నమెంట్ డొమెస్టిక్ సైన్సు కాలేజి, నిజాంపేట్ హైదరాబాద్‌నందు ప్రవేశము

ప్రకటన

1986-87 సంవత్సరానికు పై సంస్థలలో అవధి చేయబడు ఈ క్రింది కోర్సులలో ప్రవేశమునకుగాను అర్హతగల స్త్రీ అభ్యర్థులనుండి నిర్ణీత పారంలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

అవధి చేయబడు కోర్సులు	కాల పరిమితి	ప్రవేశమునకు నిర్దేశించిన విద్యార్హతలు	కోర్సులను అవధి చేయు సంస్థలు
(1)	(2)	(3)	(4)
1. డొమెస్టిక్ సైన్సు పందు టీచర్ ట్రెయినింగ్ డిప్లొమా కోర్సు	1 సంవత్సరము	డొమెస్టిక్ సైన్సు లో డిప్లొమా కోర్సునందు ఉత్తీర్ణత	గవర్నమెంట్ డొమెస్టిక్ సైన్సు ట్రెయినింగ్ కాలేజి నిజాంపేట్ హైదరాబాద్
2. డొమెస్టిక్ సైన్సు పందు సర్టిఫికేట్ కోర్సు (బోధనా మీడియం: తెలుగు పరియు ఇంగ్లీషు)	2 సంవత్సరాలు	మెట్రిక్యులేషన్/ ఎస్.ఎస్.సి. పందు ఉత్తీర్ణత లేదా జనరల్ సైన్సు లేదా డొమెస్టిక్ సైన్సులో తత్సమాన మైనది	హైదరాబాద్ మరియు వరంగల్‌లలోని గర్ల్స్ వొకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లు
3. క్రాఫ్టు సర్టిఫికేట్ కోర్సు (బోధనా మీడియం: తెలుగు పరియు ఉర్దు)	1 సంవత్సరము	వారి III ఫారము లేదా ఫారం VIII తరగతి లేదా VIII స్టాండర్డ్ పందు ఇంగ్లీషులో లేదా కొత్త VII తరగతి పరీక్షనందు ఉత్తీర్ణత	హైదరాబాద్ మరియు వరంగల్ నందుగల గర్ల్స్ వొకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ పరియు గవర్నమెంట్ డొమెస్టిక్ సైన్సు ట్రెయినింగ్ కాలేజి, నిజాంపేట్, నిజాంపేట్
4. గృహిణులకు ప్రత్యేక వ్యవసాయిక కోర్సు (బోధనా మీడియం: ఇంగ్లీషు తెలుగు & ఉర్దు)	5½ నెలలు	ఏ విధమైన విద్యార్హత నిర్దేశించబడిలేదు. ధరఖాస్తుదారులు ఇంగ్లీషు లేదా తెలుగు లేదా ఉర్దూ వ్రాయగల్గి వుండాలి.	

1. స్థానిక ఎస్.సి./ఎస్.టి./బి.సి. వగైరా అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారము సీట్లు కేటాయించబడినవి.
2. దరఖాస్తు ఫారములకుగాను అభ్యర్థిన పెట్టుకుని, దానికొరకు 23X.0 సెం.మీ. సైజుగల వంతు విలువమాత్రపు కవరుకు రూ. 1.00 (రూ. ఒక్క పోస్టేజిస్టాంపులుంచుచి, జతపర్చి ప్రిన్సిపాల్స్, గవర్నమెంట్ గర్ల్స్ వొకేషనల్ ఇన్‌స్టిట్యూట్, వరంగల్, హైదరాబాద్ గవర్నమెంట్ గర్ల్స్ వొకేషనల్ ఇన్‌స్టిట్యూట్, వరంగల్ మరియు గవర్నమెంట్ డొమెస్టిక్ సైన్సు ట్రెయినింగ్ కాలేజి, నిజాంపేట్ హైదరాబాద్ నుండి (ఎక్కడ ప్రవేశం గోరుతున్నారో వారినుండి) ఉచితంగా పొందవచ్చును. పూర్తి దరఖాస్తు ఫారములను అయా ప్రిన్సిపాళ్ళ నుండి 20-6-1986 తర్వాత మాత్రమే పొందవచ్చును.
3. అభ్యర్థి తన అర్హత సమర్పించి పైన తెల్పిన ఏదేని లేదా ప్రతి సంస్థకు అవధిచేయు ఒకటి లేక ఎక్కువ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చును. ప్రతి కోర్సుకు విడివిడిగా దరఖాస్తును పంపవలెను.
4. అన్ని విధాల అర్హీకరించబడిన దరఖాస్తులకు సర్టిఫికేట్ల యొక్క నకళ్ళు (అటెస్టెడ్ కాపీ)లను మరియు అన్నివిధాల పూర్తి చేసి ఇతరులకు పంపించిన ప్రిన్సిపాళ్ళకు తేది 4-7-1986రోజు లేదా అంతకుముందుగా పంపవలెను.
5. గవర్నమెంట్ డొమెస్టిక్ సైన్సు ట్రెయినింగ్ కాలేజీ, నిజాంపేట్ వద్ద నిర్వహించబడు డొమెస్టిక్ సైన్సు కోర్సులోని డిప్లొమాలో ప్రవేశము కోరు అభ్యర్థులు కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌కు (సిఐఇ-1986) హాజరు కావాల్సి వుండును. ఇందుకు సంబంధించి విడిగా నోటిఫికేషన్ జారీచేయబడింది.
6. ఏదేని మిగతా వివరాలను అయా ప్రిన్సిపాళ్ళ నుండి తెల్సుకొనవచ్చును.

(సం) ఎం.జి.జి. నాయుడు,
డైరెక్టర్

హైదరాబాద్
తేది: 11-6-1986

తెలుగు సమాచారం CIPR No. 1926/Advt.I/C2/86

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

డిపో మేనేజరు కార్యాలయము
కొత్తగూడెం

నెం. ఇ2/1/24/85 కే.టి.ఎ. తేది : 31-5-1986

నోటీసు

కొత్తగూడెం డిపోనందు కండక్టరుగా పనిచేయుచున్న శ్రీ కె.యస్.యన్. రెడ్డి గారు, స్టాఫ్ నెంబరు 45808. తేది : 22-9-85 నుండి తమ విధులకు గైడు హాజరగుచున్నందున తేది 4-2-1986న యిచ్చిన చార్జిషీటును అందుకొనియు ఎట్టి సమాధానము కర్జీత గడువులో పంపియుండి లేదు. అదుపరి ఈ విషయమై విచారణ జరుపవలసిందిగా ఆదేశింపనైనది. విచారణాధికారి గారు యిరువర్గాలకు హాజరుకావలసిందిగా, కె.యస్.యన్. రెడ్డి 45908గారిని ఇంటికి పంపిన మూడు నోటీసులు బట్వాడాకాకుండా తిరిగివచ్చినవి. కావున ఏకపక్ష ఎంక్వైరీ జరిపి విచారణాధికారి గారు నివేదికను సమర్పించియున్నారు. నివేదికలో కే.యస్.యన్ రెడ్డి గారిపై ఆరోపింపబడిన అభియోగములన్నియు రుజువు కాబడినందున, తమను ఉద్యోగమందు ఎందుకు తొలగించరో వంకాయపీ కోరుచూ తేది 30-4-86న పంపిన షోకాజు నోటీసుగూడ బట్వాడ కాకుండా తిరిగివచ్చినది. ఇంతవరకు శ్రీ కె.యస్.యన్. రెడ్డి కవిపం తమ అమాయికైన తెలియ పరచలేదు.

ఇదమూలముగా శ్రీ కె.యస్.యన్. రెడ్డి ఇ. 45908. కండక్టర్ తాము ఏదైనా విన్నవించుకోదలిచినయెడల డిపో మేనేజరు, కొత్తగూడెం వారికి ఈ నోటీసు ప్రకటితమైన ఏడు దినములలో, లిఖిత పూర్వకముగా సమర్పించుకోవలసిందిగా కోరడమైనది. లేనిచో వారిని ఉద్యోగమందు అర్హరిన్ చేయుచూ ఉత్తర్వులు జారీ చేయబడును.

ఇట్లు
(సం) డిపో మేనేజరు, కొత్తగూడెం,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డ్రాఫ్ట్ డిక్లరేషన్

నెం. B 7/350 1988-ఎ తేది 28-5-86

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కుమారు 3.95 ఎకరాల విస్తీర్ణంగలభూమి ప్రజాహితకార్యాలకు అంటే విశేష స్థలముల నేటాయింపు నిమిత్తం అవసరమైనదిగా ఉంది. భూపరిపాలన చట్టంలోని 3.7 నిబంధనలక్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు మండల రెవెన్యూ అధికారి మండలి నియమిస్తూ ఆ భూమిని స్వాధీనపరచి నిమిత్తం ఉత్తర్వులు జారీచేయవలసిందిగా ఆదేశింపబడినదని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఆ చట్టంలోని 6వ నిబంధనకు ఇందుమూలముగా ప్రకటించుచున్నారు. ఆ చట్టంలోని 17వ నిబంధన(1)/(2)న ఉపనిబంధనక్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఆ చట్టంలోని 9వ నిబంధన (1)వ ఉపనిబంధనలో తెలియజేసిన నోటీసును ప్రకటించిన తేదినుండి 15 రోజుల మునిసిపు మీదను/కక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి స్థానము మండల రెవెన్యూ అధికారి మండలి, కార్యాలయములో ఉంచవ మండినది. దానికి కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

గ్రామము: పైడుపల్లి మండలము: మంథని జిల్లా: కరీంనగరము

సర్వే నెం.	భూమియొక్క వర్గీకరణ	వేకరించుటకు కావలసిన విస్తీర్ణము	అధీనము కలిగియున్న వారి పేరు
64	అమ్మ	3.95	ఇల్లిందుల సింగయ్య

భూపరిపాలన అధికారి
మరియు
మండల రెవెన్యూ అధికారి, మంథని.

(సం) జిల్లా కలెక్టరు,
కరీంనగరము

తెలుగు పరివారము CIPR No. 1964/Ad. I/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

మండల అటవీశాఖాధికారి కార్యాలయము
కరీంనగరము, పశ్చిమ

నెం.4292/ఎస్10/86 తేది: 3-6-86

వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ఈ క్రింది చూపబడిన ప్రభుత్వ కలపడిపోలో బాగుకి ఎదురుగా చూపబడిన తేదీలలో బాటులు వారిగా అమర్చబడిన కలప మండల అటవీ శాఖాధికారి కరీంనగరము పశ్చిమ గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని వేలముచేయబడును.

క్ర. సం.	డిపో పేరు	వేలము తేది సమయము	వివరము వివరములు
1.	ప్రభుత్వ కలప డిపో జగిత్యాల	23.6.86 ఉదయము 10.00గంటలకు	వేలము దినమున వెల్లడిచేయబడును
2)	ప్రభుత్వ ఎల్లారావుపురం మంథని రేంజి	27-6-1986 ఉదయము 10.00 గంటలకు	"

పై వివరముల పట్టికయేకాక వేరస్తులలేక పైళ్లలోని తర్జి మరియు ప్రభుత్వము స్వాధీనపరచుకొన్న కర్రలనుకూడా వేలము జరుపబడును. మరియు అట్టి వివరములు వేలమునకు ముందుగా తెలుపబడును.

వేలము వివరములు : 1. వేలములో పాల్గొను వ్యక్తి ముందుగా రూ. 1000/- రావత్తు కట్టవలెను.

2. ఆం. ప్ర. అటవీ కాలు చట్టము 1967 మరియు కలప రవాణా నియమాల కనుగుణముగా వేలము జరుపబడును.

ఈ వేలము ప్రభుత్వ అటవీ కాలు మరియు అటవీ పంపాయ విక్రయ నియమాల చట్టము 1977న సంబంధించిన నోటిఫికేషను ఆం.ప్ర రాజపత్రము నెం. 26 తేది 20-7-78 మరియు ఇట్టి సంబంధించిన ఆం.ప్ర. అటవీ పంపాయ రవాణాచట్టము 1970 నను సరించి ఈ కార్యాలయము వేలము నోటీసు నెం. 2397/హెచ్2/81 తేది 29-10-81 లో పవివరముగా వివరించబడినది అనులో వచ్చును.

ఇంకా వివరాలను ఏవేవి వున్నచో వేలము రోజున ప్రకటించబడును.

(సం) మండల అటవీశాఖాధికారి,
కరీంనగరము, పశ్చిమ

తెలుగు పరివారము CIPR No. 1907/Advt. I/C2/86

16వ తేదీన విజయవాడలో జరిగిన కృష్ణవేణి నావ, ప్రారంభోత్సవం చేస్తున్న ఎన్. ఎస్. పి. లో అధికమార్కులు తెచ్చుకున్న కుమారి ఎస్. కనకదుర్గ. మేయరు శ్రీ అయితారాములు ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.

పోలీసులకు తలవంచిన పర్వతశిఖరం

న్యూఢిల్లీ, జూన్ 20

అడుగడుగునా సూదుల్లా మొనలు తేలిన రాళ్ళు, జారిపోయే మంచుగడ్డలు, మైనస్ 38 డిగ్రీల ఉష్ణోగ్రత, గంటకు 150 కి.మీ వేగంతో హోరెత్తే చలి గాలులు తుపాను! ఈ వాతావరణాన్ని ఎదిరించి భారత పాక్ సరిహద్దు పోలీసు దళ సభ్యులు మూడు కారకోరం పర్వత శ్రేణులలో 25.495 అడుగుల ఎత్తున వున్న సియాచిన్ గ్లేషియర్ మూడవ శిఖరంపై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు. వారి నాయకుడు అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.పి. కమోలి, ఆ బృందంలోని 26 మందిలో 16 మంది ఆ శిఖరాన్ని అధిరోహించారు.



పర్వతారోహక బృంద నాయకుడు శ్రీ ఎస్. పి. కమోలి.

"రహస్య శిఖరంగా పేరొందిన ఈ శిఖరాన్ని అధిరోహించటం చాలా కష్టమని కల్నల్ కుమార్‌తో పాటు అనేక మంది ప్రముఖ పర్వతారోహకులు అన్నారు. అదిక్ హిమాలయ శ్రేణిలోని ఈ శిఖరాన్ని వీరు ఆక్రమించారు.

ఈ పర్వత పాదంలోని ప్రధాన శిబిరం చేరటానికి మొదట పైలాట్ వదిలి, తరిగి పోకే మంచుగడ్డల ప్రమాదాలను తప్పించి 10 మంది 26 పోర్టు దాటారు. ఈ బృందం పైలాట్ వదిలి వివిధ స్థలాలలో 17 పోర్టు దాటి 16,500 అడుగుల ఎత్తున వున్న మొదటి శిఖరాన్ని చేరారు.

ఈ బృందానికి అనర్హైన ఉద్వేగం శిఖరారోహణలో కాక తిరిగి వచ్చే సమయం పురక లిస్తే పైలాట్ వదిలో మదర్‌కంగ్ నుంచి పైలాట్ గ్రామం వరకు 105 కి.మీ దూరం ప్రయాణించ వలసి వచ్చింది. వారు దీనిని అయిదు రోజులలో పూర్తి చేశారు.

వీరు శిఖరారోహణలో 2500 మీటర్ల త్రాడును ఉపయోగించారు. పర్వతాలు ఎక్కేటప్పుడు 8 ఉన్నుల పరికరాలను తమ వీపులపై మోసుకు వెళ్లారు.

అడుగుడు సభ్యుల తొలి బృందం గంటకు 90 కి.మీ. వేగంతో వీచే గాలిలో ఒకటోట 70 డిగ్రీల వాలుతో 5 కి.మీ దూరాన్ని దాటటానికి 7 గంటలు పట్టింది, అలాగే "మంచుకాటు"కు గురైన నాయక్ షేరసింగ్, మూడవర్ రబ్‌గియాన్‌లను తోటివారు నడిపించారు.

సియాచిన్ గ్లేషియర్‌పై త్రివర్ణపతాకం ఎగరేస్తున్న బృంద సభ్యుడు.

వున్న మంచు గడ్డను ఎక్కటంలేసివచ్చింది. రెండవ బృందం కూడా అనుకూల పరిస్థితులలో శిఖరాన్ని చేరింది. వీరికి 35 కి.మీ. దూరం ప్రయాణంలో అడుగడుగునా ప్రాణాపాయం ఎదురైంది.

ముఖ్యంగా కాయ్ కమాండెంట్ నేగికి జ్వరం అందలేదు. అతడు తన కాళ్ళపై తాను నిలుచ లేక పోయాడు. 'బేస్ కాంప్'లో సంబంధాల కోసం తృప్తివలసైంది. సహచరులు అతడిని తమ వీపులపై మోశారు. అంగరక్షకుడు అటూ ఇటూ తప్పితే వారంతా 3 వేల అడుగుల అన్నాడు.

పనేర్ కంగారి మూడవ శిఖరాన్ని అధిరోహించటంలో భారత పాక్ సరిహద్దు పోలీసు దళం ఆ పర్వతానికి కలల మూడు శిఖరాలను జయించిన గౌరవం పొందింది. 1973, 1975లలో మొదటి రెండు శిఖరాలు ఎక్కారు.

పాత విద్యార్థులు హాజరు కావచ్చు

హైదరాబాదు, జూన్ 20:

ప్రైవేటు విద్యార్థులుఇంటర్ మీడియెట్ కోర్సులో సైన్స్ సబ్జెక్టు తీసుకోవడానికి ఇక అనుమతించరు. అయితే లోగడ అనుమతి పొందిన విద్యార్థులు వారిపేర్లను గుర్తించు పొందిన కాలేజల్లో సమోదు చేసుకోవడం ద్వారా ఈ పరీక్షలకుహాజరు కావచ్చని ఇంటర్‌బోర్డు కార్యదర్శి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

వికటించిన ఆతిథ్యం

ఉజ్జయిని, జూన్ 20

ఈ జిల్లాలోని సజర్‌పూర్ గ్రామంలో నిసాహోరం సేవించిన వందలాదిమంది అస్వస్థతకు గురయినట్లు పోలీసులు చెప్పారు.

మధ్యాహ్న సమయంలో జాదావు రెండువేలమంది ఒక విందుకు హాజరయ్యారు. భోజనాలు ముగించిన కొద్ది సేపటిలోనే వారికి వాంతులయ్యాయి. కడుపు నొప్పితో మరికొందరు బాధపడ్డారు.

70 మందిని స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు.

కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత

కదిరి, జూన్ 20

కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతి రోజు 800 మందిదాకా రోగులు చికిత్స నిమిత్తం వస్తూంటారు. వీరిలో వివిధ వాద్యులతో బాధపడే మహిళలే ఎక్కువ.

ఈ ఆసుపత్రికి అనుబంధంగా 10 మంచం శేయ్యలు వున్నాయి. అయినా ఆసుపత్రిలో ముగ్గురు వైద్యులు. ఒక వైద్యురాలు మాత్రమే వున్నారు. ఒకే ఒక వైద్యురాలు వుండటంవలన మహిళా రోగులు యిబ్బందుల పాలవుతున్నారు.

ఇదిలా వుండగా యీ ఆసుపత్రిలో గత అయిదేళ్లుగా దంతవైద్యుడులేడు. దంతచికిత్సకు అవసరమైన పరికరాలు మాత్రం వున్నాయి. గతంలో వున్న వైద్యుని బదిలీ చేశారుకాని ఆ స్థానంలో మరొకరిని నియమించలేదు.

ఇక పిల్లలకు చికిత్స చేయటానికి నివుణుడు కూడా ఈ ఆసుపత్రిలో లేరు. పిల్లలకు ఏవైనా వ్యాధులువస్తే 60 మైళ్ళదూరాన వున్న అనంతపురంలేదా మదనపల్లె వెళ్ళవలసి వస్తోంది. దీని వల్ల ప్రమాదకరస్థితులలో ప్రజలు బాధపడుతున్నారు. దానికి తోడు ఆర్థిక భారం కూడా వీరిని పీడిస్తోంది.

ఇటీవల రాష్ట్ర ఆరోగ్య మంత్రి డా. కోటేశ్వరరావు కదిరి పండర్సర సమయంలో యీ విషయాలను పట్టణ కె. దే. అధ్యక్షుడు శ్రీ దిల్‌దార్ ఖలీ, కార్యదర్శి డా. ప్రభాకరనాయుడు ఆయనకు వివరించారు. ఈ ఆసుపత్రిలో దంతవైద్యుని పిల్లలనిపుణుని నియమించాలని రక్తనిధి ఏర్పాటు చేయాలని వీరు ఆరోగ్య మంత్రిని కోరారు.

ఈ ఆసుపత్రిలో అంతగొండి తనం ఎక్కువపై పోయిందని చాలా కాలంగా వని చేస్తున్న స్థానిక వైద్యులు రోగులపట్ల శ్రద్ధ వహించటంలేదని పట్టణ యువజన సంఘ పార్టీ ఆరోగ్యమంత్రికి అందజేసిన కరపత్రంలో పేర్కొన్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ ఆసుపత్రిలో వైద్యుల కొరతను వెంటనే తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వేరుశనగ అక్రమ రవాణాపై తనిఖీ

కదిరి జిల్లాకా రైతులు వేరుశనగ కాయలను వ్యవసాయ మార్కెట్ యార్డుకు కాక కర్నాటక రాష్ట్రానికి తరలించటం వల్ల యార్డు అధ్యక్షుడు శ్రీ బి. వి. హనుమంతరెడ్డి అనేదన వ్యక్తం చేశారు.

ఈ విధంగా అక్రమ రవాణాను అరికట్టటానికి కర్నాటక సరిహద్దులలో తనిఖీదళాలను ఏర్పాటు చేయవలసిన్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాకాలో పండిన వేరుశనగను యార్డులో నిల్వవుంచటమేకాక వారిపై రూ.10 వేల వరకు ఋణ సౌకర్యం పొందవచ్చునని శ్రీ రెడ్డి అన్నారు. ఈ ఋణంపై నెలవరకు వడ్డీ వుండదని తరువాత రెండు నెలల వరకు 6 శాతం వడ్డీ వసూలు చేస్తారని ఆయన వివరించారు.

ముదిగుబ్బ మార్కెట్ యార్డు స్థలం వివాదంలో వున్నదని త్వరలో యీ వివాదం పరిష్కారంకాగలదని ఆయన అన్నారు. తనకల్లు యార్డు నిర్మాణం యీ ఏడాది నుండి ప్రారంభంకాగలదని ఆయన తెలిపారు.

కదిరి యార్డులో రైతులకు వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు శ్రీ రెడ్డి చెప్పారు. ప్రజాపేటు వ్యక్తులు వేరుశనగకాయలను సరిగా తూకకుండా రైతులను మోసం చేస్తున్నారని కమత రైతులు తమ పంటను యార్డుకు తీసుకు రావాలని శ్రీ హనుమంతరెడ్డి చెప్పారు.

పాఠశాలకు శంకుస్థాపన

కదిరి పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి కాపన సభ్యుడు శ్రీ అబ్దుల్‌రసూల్ శంకుస్థాపన చేశారు.

ఆ సభకు చైర్మన్ శ్రీ తొన్న వీరశేషయ్య అధ్యక్షత వహించారు. గొల్లదానిపల్లం పాఠశాల భవనానికి సుమారుగా పాఠశాల భవనానికి రూ 74,500 చొప్పున ఖర్చు చేస్తున్నట్లు శ్రీ రసూల్ తెలిపారు. పాఠశాల అభివృద్ధిని గూర్చి ఎం. పి. శ్రీ కె. రామచంద్రారెడ్డి కమిషనర్ శ్రీ కె. మధుకర్ ప్రసంగించారు. (సం)

అలంపూర్, జూన్ 20

ఇతనికి 2 కిలోమీటర్ల దూరంలోగి కర్నూలుకు ఈ రోజు తెల్లవారు జామున జరిగిన కొట్లాట సంఘటనలో మరుగు 11 మంది గాయపడ్డారు. వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

ద.ఆఫ్రికా పైఆంక్షలకు మళ్లీనూతనయత్నం

ఐక్యరాజ్యసమితి, జూన్ 20 :

దక్షిణాఫ్రికా జాత్యహంకార పాలనపై ఆంక్షలు విధించడానికి ఐక్యరాజ్యసమితి భద్రతామండలి నూతన ప్రయత్నం చేస్తోంది.

15మంది సభ్యులతల భద్రతామండలిలో కాంగో, ఘనా, మడగాస్కర్, ట్రినిడాడ్, టొబాగో, యుఎస్ఎస్ఆర్ ఎమిరైట్స్ దక్షిణాఫ్రికాపై ఆర్థిక, తదితర ఆంక్షలకు తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

గరంలో జరిగే దక్షిణాఫ్రికాలో నూతన పెట్టుబడులు, ఎగుమతిదిగుమతులు, అణు క్రీడా, సాంస్కృతిక సంబంధాలు, కంప్యూటర్ పరికరాల అమ్మకం తదితర కార్యకలాపాలను నిషేధించాలని ఈ దేశాలు కోరాయి. ఇటువంటితీర్మానాన్ని గతనెల ప్రిటోరియా మద్దతుదారులైన అమెరికా, బ్రిటన్ 'వీటో'చేశాయి. వాటిధోరణిలో ఎటువంటి మార్పు లేవందున యీ తీర్మానాన్ని కూడా 'వీటో' చేయవచ్చునని భావిస్తున్నారు.

2977లో ఆమోదించిన తీర్మానం ప్రకారం దక్షిణాఫ్రికాకు ఆయుధాల అమ్మకంనిషేధించాలని కూడాతీర్మానంలో కోరాడు తమ దేశంపై దక్షిణాఫ్రికాదురాక్రమణ జరిగిందనిఅంగోలా చేసినఫిర్యాదు పై సమావేశమైభద్రతామండలిలో పలువురు దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వానికి అమెరికా రక్షణ కల్పిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

అంగోలా నుండి తమ సైన్యాన్ని ఉపసంహరించి, జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలకుగాను పరిహారం చెల్లించాలని కూడా తీర్మానంలో కోరాడు. అంగోలా, తదితర ఆఫ్రికాదేశాల రక్షణసామర్థ్యం పెంపొందించుకోవటానికి సమితి సభ్య దేశాలన్నీ సహాయపడాలని కూడా తీర్మానంలో కోరాడు.

అంగోలా ఫిర్యాదుపై తర్వలో ఎదేశమూ దక్షిణాఫ్రికాను సమర్థించలేదు. వివరణ అమెరికాకూడా దక్షిణాఫ్రికా తర్యాను ఖండించకపోయినా సమర్థించ లేదు. వాషింగ్టన్, లండన్‌ల అండలేక పోతే ప్రిటోరియా పాలకులు సమితి ప్రకటనాభిప్రాయాలను పెడచెవిన పెట్టే వాడుకాదని పలువురువక్తలు అన్నారు.

యుఎస్ఎస్ఆర్, బల్గేరియా, చైనా, నియమాలను ప్రతిపాదులు దక్షిణాఫ్రికా వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ ఆ దేశంపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

ఈ కొత్త ఆంక్షల తీర్మానం ఆమోదం తర్వర్ముగిసేదాకా అనిశ్చితమే.

రీగన్ విజ్ఞప్తికి బోతా తిరస్కృతి

దక్షిణాఫ్రికాలో అత్యవసర పరిస్థితిని తొలగించాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ చేసిన విజ్ఞప్తిని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు శ్రీ బోతా తిరస్కరించారు.

వర్ణవివక్షను అంతం చేయటంలో ప్రిటోరియా వైఫల్యంవల్ల తమసహనం నశిస్తోందని శ్రీ రీగన్ తన దేశంలో పేర్కొన్నట్లు వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ లారీస్పీక్స్ తెలిపారు. అయితే శ్రీబోతా రీగన్ విజ్ఞప్తిని పెడచెవినపెట్టి ప్రవర్తించారని అయన తెలిపారు.

వర్ణవివక్షను అంతం చేయటంలో ప్రిటోరియా పాలకులు సమితి ప్రకటనాభిప్రాయాలను పెడచెవిన పెట్టే వాడుకాదని పలువురువక్తలు అన్నారు.

యుఎస్ఎస్ఆర్, బల్గేరియా, చైనా, నియమాలను ప్రతిపాదులు దక్షిణాఫ్రికా వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ ఆ దేశంపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

ఈ కొత్త ఆంక్షల తీర్మానం ఆమోదం తర్వర్ముగిసేదాకా అనిశ్చితమే.

అమెరికన్ నిర్బంధం

దక్షిణాఫ్రికాలో నిర్బంధిత అత్యవసర పరిస్థితి కఠిణంగా అమలుచేయడాన్ని అతిక్రమించిన ఆరోపణపై ముగ్గురు అమెరికన్లను అదికారులు నిర్బంధించారని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలిపింది.

వారిలో ఒకరు కాలిఫోర్నియాకు చెందిన స్కాట్‌బాగెర్ట్ అనే 18 సంవత్సరాలవిద్యార్థి. వారంతా ఒకమత కార్యక్రమాలలో పాల్గొన్నందున అరెస్టయ్యారు. అతడిని చూడడానికి అమెరికా దౌత్యఉద్యోగులను అనుమతించ లేదని పత్రిక తెలిపింది.

కేప్‌టౌన్‌లో జరిగిన ఈ మత కార్యక్రమంలో 200మంది నల్లవారిని నిర్బంధించి వారిలో పదేళ్ళలోపు వయస్సుకల 70 మందిని కదులనీకోవాలని అమ్మెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ తెలిపింది.

చర్యలకు బ్రిటన్ సిద్ధం

లండన్, జూన్ 20 .

దక్షిణాఫ్రికాపై తదుపరిచర్య తీసుకోవటానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది.

విదేశాంగమంత్రి శ్రీ హోవే అంక్షలపై హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన చర్చలో యీ విధంగా అంగీకరించారు. ద.ఆఫ్రికాలో పరిస్థితి దిగజారుతున్నందున కాంతియుత పరిష్కారసాధనలో అంతర్జాతీయ సహకారంతోనే సహకరించడానికి మరింత సమర్థవంతమైన చర్యలను శ్రీ హోవే అంగీకరించాడు.

హైద్రాబాద్ బజార్

ఫోన్ 52293

శ్రీ వెంకట రెడ్డి
సభ్యమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటి బస్ స్టేషన్, హైదరాబాదు.



ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైద్రాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - పలితం ఎక్కువ.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనలు నడగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. జ్యేష్ఠ మాస ఋ. చతుర్దశి : శనివారం

1986 వ సం, జూన్ 21 : శనివారం ఋ. చతుర్దశి : ప. 1-02 జ్యేష్ఠ: రా. 10-31. వర్జ్యం: ఉ. 6-24 మొదలు 7-48 వరకు. తె. 5-32 మొదలు.

1986వ సం. జూన్ 22 ఆదివారం ఋ. పూర్ణిమ: ప. 9-12. బ. పాడ్యమి తె. 5-26 మూల: సా. 7-32 శేషవర్జ్యం: 6-56 వరకు. వర్జ్యం:సా. 6-08మొదలు 7-32. వరకు. తె. 4-01 మొదలు. 5-26 వరకు.

శ్రీ క్షయనామ సం జ్యేష్ఠ మాస ఋ. చతుర్దశి 21-6-1986 శనివారం

శ్రీ త్రిపాఠి ఏమి చేస్తారు?

శ్రీ కమలాపతి త్రిపాఠి ఈ మధ్య ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీకి రాసిన లేఖలు కొన్ని పార్టీలలో పంచలనం సృష్టించాయి ఆయన ప్రధానమంత్రికి వ్యతిరేకంగా ఒక తిరుగుబాటుని లేవదీస్తారని కొందరు అనుకున్నారు. శ్రీ రాజీవ్ గాంధీ కూడా ఈ వృద్ధ కాంగ్రెసు నాయకుడి మాటలకి బాగా గౌరవం ఇస్తున్న వారిలాగ ప్రవర్తించారు. ఏవేవో రాజీ ప్రయత్నాలు జరిగాయి. అంతా సర్దుకు పోయిందని ఎందరో అనుకున్నారు. సర్దుకుపోయి ఉండవచ్చు కాని ప్రధాన మంత్రి పెద్ద రాజీ పడినట్లు కనిపించదు. శ్రీ త్రిపాఠి కొన్ని కోరికలని చెప్పారుట. తమకి రాజ్యసభలో సభ్యత్వం కొనసాగింపు, తమ కుమారుడికి లేదా కుమార్తెలకి, కోడలికి పదవులు. అన్ని కోరికలనీ తీర్చకపోయినా శ్రీ రాజీవ్ గాంధీ కనీసం శ్రీ త్రిపాఠికి రాజ్యసభ సభ్యత్వాన్నయినా ఇస్తారనుకున్న వారికి తాజా పరిణామం కొంచెం ఆశ్చర్యం కలిగించక మానదు. శ్రీ కమలాపతి త్రిపాఠి పేరు కాంగ్రెసు-ఐ రాజ్యసభ నామినేషనుల జాబితాలో లేదు

ప్రధాన మంత్రి నిర్ణయాన్ని తాము గౌరవించగలమని శ్రీ త్రిపాఠి అన్నారు. ఆయన బయటికి ఏమి అన్నప్పటికి తమకి జరిగిన అవమానానికి ప్రతీకారంగా ఏమి చెయ్యటానికి ప్రయత్నిస్తారో చూడాలి. ఆయనకి ఇష్టంలేని వ్యక్తి శ్రీ రత్నాకర్ పాండే నామినేషను లభించటం శ్రీ త్రిపాఠికి మరింత అవమానకరంగా ఉండి ఉండాలి. ఉత్తరప్రదేశ్‌ని రాజకీయంగా మూడు భాగాలు చేస్తారు రాజకీయ వ్యాఖ్యాతలు. తూర్పు ఉత్తరప్రదేశ్ మొదటి ముఖ్య పండిత వైహూ కుటుంబానికి అనుకూలంగా ఉంటూ వస్తోందిట. శ్రీ కమలాపతి త్రిపాఠి ఈ పరిస్థితిని మార్చటానికి ప్రయత్నించవచ్చు. ఆయనే గనుక తిరుగుబాటు ఉద్యమాన్ని ఒకదానిని తీసుకువస్తే ఏమవుతుందో గట్టిగా చెప్పటం కష్టం కాని ఇంతదాకా జరిగినదానిని బట్టి శ్రీ రాజీవ్ గాంధీ ఆయనని ఒక పెద్ద ప్రత్యర్థిగా గుర్తించలేదని ఊహించవచ్చు. రాజ్యసభ సభ్యత్వం ఒకటే కాదు రాజకీయవాదులని సంతృప్తిపరచే పదవులు వేరే ఉంటాయి. ఇటువంటిది ఏదయినా ఆయనకి లభిస్తుందా ?

ఆఫ్రికా రాజ్యాల అనుసంధాన భాష

ఆఫ్రికా వంటి పెద్ద ఖండంలో అనాదిగా అక్కడే వృద్ధి పొందిన భాషలే కాకుండా చారిత్రిక కాలంలో బయటి నుంచి వచ్చినభాషలు వేరే ఉన్నాయి. అరబ్బు, ఇంగ్లీషు, పోర్చుగలీ భాష, ఫ్రాన్సు భాష ఆఫ్రికాన్స్ ఇటువంటివి అనుకోవచ్చు. ఉత్తర భాగంలో ఉన్న అరబ్బు, ఇథియోపియన్ భాషలు నల్ల జాతివారి భాషల కింద చెలామణి కావనే అనాలి. బెర్బర్ భాష కూడా అంతే ఇంగ్లీషులో నీగ్రోలు (నల్లనివారు)గా పరిగణింపబడే వారిలోనే ఎన్నో రకాలవారు ఉంటారు. ఆఫ్రికాలో ఉన్న తెగలు ఇన్ని అన్ని కావు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో వలెనే ఈ జాతులవారు కూడా వారిలోవారు పోట్లాడుకుంటూ ఉంటారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభావం వలన ఇంగ్లీషుకి ప్రముఖస్థానం లభిస్తోంది కాని ఆఫ్రికాలో ఫ్రాన్సుకీ, పోర్చుగలీకీ కూడా సామ్రాజ్యభాగాలు ఉండేవన్న సంగతిని మరువరాదు. కొన్ని దేశాలలో ఇంగ్లీషుకన్నా వాటికే ఎక్కువ ప్రాచుర్యం ఉంటుంది. ఆఫ్రికాన్స్‌గా వర్ణించబడేది ఒక రకం డచ్చిభాషే అనుకోవచ్చు.

నైరోబీ నగరాన్ని ఒకప్పుడు ఆఫ్రికా కేంద్ర నగరం అనేవారు. ఇది భూమధ్యరేఖ మీద ఉన్నది. కీన్యా రాజధానిగా బహుముఖాభివృద్ధిని సాధిస్తోంది. తూర్పు ఆఫ్రికాలో కిస్వాహిలి భాషకి (ఇంగ్లీషు తరువాత) ప్రథమస్థానం ఉన్నదనుకోవచ్చు. అధికంగా రోమన్ లిపిలోనే ఆఫ్రికా భాషలని రాస్తున్నారు. కిస్వాహిలిలో వార్తాపత్రికలు వెలువడుతున్నాయి. ఈభాషని ఇప్పుడు ఆఫ్రికా ఖండంయొక్క అనుసంధానభాషగా వాడాలని ఆఫ్రికా రాజ్యాల ఐకమత్య సంస్థ వారికి సూచించబడింది. కొన్ని రాజ్యాల మంత్రులు ఈ సూచన చేశారుట. ఇది హర్షాన్ని కలుగచేసే సూచన. ఆఫ్రికాలో కన్నా భారత దేశంలోనే వైవిధ్యం తక్కువ. ఇక్కడ హిందీ మాట్లాడేవారి శాతం కిస్వాహిలి మాట్లాడేవారి శాతంకన్నా చాలా ఎక్కువగా ఉంటుంది కాని హిందీ ద్వేషం బాగా అభివృద్ధి పొందింది. అంతే కాకుండా మాతృభాషమీద కన్నా ఇంకొక భాషమీద అభిమానానిదే పయిచెయ్యిగా ఉంటోంది. ఆఫ్రికాలో ఒక భాషకి అంత త్వరగా ప్రాచుర్యం లభిస్తుందని నమ్మటం కష్టమే కాని పరస్పర సహకారంతో దేనినయినా సాధించవచ్చు.

కుందుర్తి పీఠికలు

సాహిత్య రచనల్లో పీఠికా రచన ఒక ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, కట్టమంచి రామలింగారెడ్డి లాంటి మహాసుభావులు రాసిన పీఠికా వ్యాసాలు ఈనాటికీ చాలమంది సాహిత్య జిజ్ఞాసువులకు సందేహాలు తీర్చేవిగానూ, సంస్కారాన్ని పెంపొందించేవిగానూ, ఉండడం గమనార్హం. ఒక గ్రంథానికి లేక ఒక కావ్యానికి సమర్థుడైన వాడు పీఠిక రాసినపుడు ఆ గ్రంథస్థ రహస్యాలేకాక ఇంకా అనేక సాహిత్య విషయాలు, సమకాలీన సామాజిక, సాంస్కృతిక రాజకీయ విషయాలు కూడా వెల్లడి అవుతై. పీఠికా రచనలో కొన్ని పద్ధతులున్నై. సాధారణంగా తాను ఏ గ్రంథానికి పీఠిక రాస్తున్నాడో ఆ గ్రంథస్థ విషయానికే పరిమితమయ్యే పీఠికలు కొన్ని; గ్రంథకర్త మీద అనుక్తితో గ్రంథకర్తను స్తుతించే పీఠికలు కొన్ని; ఆ గ్రంథాన్నీ, ఆ కావ్యాన్నీ అడ్డం పెట్టుకొని తన కాలం నాటి సాహిత్య ఉద్యమాల స్వరూప స్వభావాలను విశ్లేషిస్తూ, తన అభిప్రాయాలను నిర్ద్వంద్వంగా వెల్లడిస్తూ ఆ మహోద్యమంలో ఆ గ్రంథకర్త లేక ఆ కావ్యకర్త అస్తిత్వాన్ని అరమరికలు లేకుండా తేల్చి చెప్పటం.

అధునిక రచన కవులలో నివ్వులంగా విస్తృతంగా పీఠికలు రాసిన వారిలో కుందుర్తి ఒకరు అయన-పైన చెప్పిన పీఠికా రచనా విధానాల్లో చివరి వర్గానికి చెందిన పీఠికారచయిత. కుందుర్తి పీఠికల్లో 'తన గొడవ' ఎక్కువ ఉంటుందనే వాదొకటి లేకపోలేదు. కాని కుందుర్తి గొడవ అంటే రచన కవిత్వపు గొడవ అని మనం అర్థం చేసుకోవాలి. ఆయన రాసిన ప్రతి పీఠికలోనూ రచన కవిత్వ తత్త్వనిరూపణకే ఎక్కువ స్థలం కేటాయించటం కనబడుతుంది. ప్రాచీన కవిత్వాన్ని మథించి తద్వారాలభించిన సంస్కారంతో రచన కవితా రచనకు, దాని అభివృద్ధికి అంకితమై దానిని ఒక ఉద్యమంగా భావించి తానే ఒక రచన కవితా ఉద్యమంగా మారి జీవించినంతకాలం రచన కవిగానే జీవించిన కవి కుందుర్తి రక్తంలో తెల్లకణాల్లాగా అతని జీవితములో అర్థభాగం అర్థాంగికి పోగా మిగిలిన అర్థభాగం రచన కవిత్వమై కూర్చుంది అందువల్లనే అతను రాసిన పీఠికలన్నీ రచన కవితా సంకలనాలతో రాయటం జరిగింది.

రచన కవిత్వం మీద కుందుర్తి అభిప్రాయాలు స్థూలంగా ఇవి. నవీన కవిత్వం ఒక ఉద్యమం. ఇది మధ్యతరగతి ప్రజల సంస్కారానికి మాత్రమే పరిమితమైంది. రచన కవిత్వం సంప్రదాయకం, పండితుల అంగీకారాన్ని కూడా పొందాలి. అట్లా అంగీకారాన్ని పొందాలంటే రచన కవిత్వంలో కథా కావ్యాలు రావాలి. రచన కవితా రచన పీలైనంత సాదాగాను, దాని భావ పీలైనంత సరళంగానూ ఉండాలి. ఇట్లా ఇంకా అనేక అభిప్రాయాలు అయన రాసిన పీఠికల్లో వెల్లడి అవుతై.

రచన కవిత్వంలో కథాకావ్యాలు అవసరాన్ని గూర్చి ఇదివరకు కొంత చర్చ జరిగిన విషయం రచన కవితాభిమానులకు తెలియందికాదు,''నాకు మొదట్నించీ కథాత్మక మార్గం అనుసరించనిదే క్రీవీర్స్ కవితా పద్ధతిని లు వదేమోననే అనుమానం ప్రబలంగా ఉంది.' అంటాడు కుందుర్తి కొడిగట్టిన నూర్యుడికి పరిచయ వ్యాకాల్లో, ఈ వాదాన్ని తిరిక్ పూర్తిగా వ్యతిరేకించాడు. రచన కవిత్వం నిలబడటానికి కథా కావ్యాలు రావలసిన అవసరం ఈనాడు లేదు. కథ మరో పక్రియలోకి వెళ్ళిపోయింది. కథాకావ్యం రాస్తేదానిలో రసాభివ్యక్తి సమగ్రంగా జరుగుతుందని అప్పుడు పండితామోదం లభిస్తుందని కుందుర్తి విశ్వాసం. పండితామోదం సమగ్ర కథా కావ్యం ఈ రెండు కుందుర్తికి ఒక విధంగా జీవితం పొరుగునా అంటిపెట్టుకున్న విశ్వాసాలు కాని ఆ నమ్మకాంతో నిమిత్తం లేకుండానే రచన కవిత్వం బతుకుతుందని ఈ నాటి కాలం ఋజువు చేసింది.

కుందుర్తి సాహిత్య సృజనలో అభ్యుదయ మార్గానికి చెందిన వాడు. అభ్యుదయ నిరోధకమైన ఎట్టి రచననూ అయన రచన కవిత్వమైనా సరే అంగీకరించలేదు. అభ్యుదయ రచయితకుండవలసిన ముఖ్య లక్షణ మార్క్సిస్టు సిద్ధాంతాభిమానమని అయన తన పీఠికల్లో పదే పదే చెప్పాడు. పూర్వాలం కారికులు కవిపండితులైతే ఉండాలన్నాడు పండితుడు కవి అయితే ఆ కవిత్వం ఎట్లా ఉంటుందో చేరే చెప్పనవసరం లేదు. అట్లాగే అభ్యుదయ కవి అయిన వాడి మార్క్సిస్టు మూల సూత్రాలు సూక్ష్మావగాహనలో సంబంధం లేదని, అంటే సంపూర్తిగా తెలియనవసరం లేదని స్థూలమైన అవగాహన చాలని కుందుర్తి అభిప్రాయం. ఆర్థిక శక్తివి, తనచుట్టూవున్న సమాజ స్థితిగతులను అవగాహన చేసుకొని ఏ రచయితా అభ్యుదయ రచయిత కాలేడని కుందుర్తి ఖంటా ఘోషగా చెప్పాడు. ప్రవచాన్ని విస్మరించి తన స్వీయ ఘోషను మాత్రమే అర్థంగాని పద చిత్రాల ద్వారా కలగాపులగ భాష ద్వారా వైయక్తిక ప్రతీకల ద్వారా అందించే కవులూ, కవిత్వం నామరూపాల్లేకుండా పోతై అని కొక్కిరి చెప్పాడు కుందుర్తి తన పీఠికల్లో వాపు పక్ష రచయిత లందరూ ఒక్కటిమీదికి రావాలని కుందుర్తి ఆశించాడు. రాజకీయ పార్టీలకు అతీతంగా వీళ్ళందరూ ఏకం కావాలని క్రిందిమాటల్లో వెల్లడవుతున్నది.మూల సిద్ధాంతాన్ని విశ్వసించిన వారందరూ '...దాని ఆచరణకు సంబంధించి తమకు గల భావాలు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాలకు దగ్గరగా ఉన్నా సరే, ఒకే వేదిక మీద సుండి ఎందుకు పనిచేయకూడదో,అభ్యంతరాలు ఏమిటో నాబోటి వారికి ఎంత ఆలోచించినా అంతు బట్టదు'' అని వామ పక్ష రచయితలను గురించి వేదన పడ్డాడు.

అయన రాసిన అనేక పీఠికల్లో రచన కవిత్వాన్ని గురించిన పునరుక్తి కొంత ఉన్నా మౌలికమైన అనేక అంశాలపై అయన నమ్మకాలు స్పష్టంగా, సూటిగా వ్యక్తమవుతై. పోతే రచన కవిత్వంలో భావగణాలు, భావలయ, విసుడు, ఊపు, తూగు మొదలైన పదాలను కుందుర్తి ఉపయోగించినవి పెక్నిక్ సంబంధించి నవి వాటిలో ఉన్న అస్పష్టత, అయోమయాలను గురించి ఇక్కడ చర్చించే అవకాశం లేదు. రచన కవిత్వపు పాదాలవి. రూపుకు కూడా నిర్వాంగీకారమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించే అవకాశం లేదు. ఈ అంశాలన్నిటిని చేరే వ్యాసంలోచర్చించవలసిందే. సంపత్కుమార, చేకూరి రామారావు గారలు లోగడ కొంత చర్చ చేశారు. ఇంకా విస్తృతంగా చర్చ జరగవలసిన అవసరం ఉంది.

మొత్తంమీద సాంకేతికమైన పెర్ఫెక్షిలోపాన్ని అట్లా వదిలితే ఇతరఅంశాలపై రచన కవిత్వ స్వభావాన్నికుందుర్తి తన పీఠికల్లో బాగా వివరించాడు, స్వరూపం కల్పనికీ ఫంబంధించినది. స్వభావం వస్తు సిద్ధాంతానికి సంబంధించినది. కుందుర్తి చేసిన కృషి అంతా స్వభావంమీదనే ఎక్కువ ఆధారపడితే చేకూరి రామారావు లాంటి భాషా పండితులు స్వరూపంమీద ఎక్కువ చర్చ చేశాడు. రచన కవితా వాఙ్మయానికి అనేకవిధులకు అర్హమైన కృషి చేసిన వాడు కుందుర్తి.

-టి. యల్. కాంతారావు

వారానికోరోజు

ప్రకటనలహోరు

క్రాంతి మారుతున్న కొద్దీ వ్యాపార ప్రకటనలతోడు హోరు, ఉధృతంగా పెరిగిపోతోంది. మార్కెట్‌లో పోటీకి తట్టుకోవాలంటే 'గుండుసిమ్మకు' సైతం ఏదో విధంగా ప్రకటన ఇవ్వవలసిందే : రాజకీయ,విద్య,సాంస్కృతిక,వ్యాపార, సినీ ప్రకటనలెన్నో నేడు హాల్‌బోర్డుల ద్వారా, బోర్డుల ద్వారా, గోడలద్వారా ప్రచారం జరుగుతున్నాయి. అంతేకాదు. రేడియో పెట్టినా, సినిమాకు వెళ్ళినా, టెలివిజన్ చూచినా అంతా ప్రకటనల మయమే !

ఏ వస్తువునైనా ప్రకటన ద్వారా అందరికీ తెలియజేయడంలో తప్పులేదు. కానీ ఆ ప్రకటన బాటకమయినపుడు, సహజత్వం లోపించినపుడు, ప్రజలు అసలు ప్రకటనలంటేనే నమ్మని పరిస్థితికి వస్తారేమో.

ఏదైనా ఒక వస్తువును గురించి ప్రకటన చేసేటప్పుడు దాని గొప్పతనాన్ని, నాణ్యతను, లాభాలను గురించి పరోక్షంగానో, ప్రత్యక్షంగానో తెలియజేయాలి గానీ, వస్తువుకు ప్రకటనకు ఏ మాత్రం సంబంధం లేకుండా వుండకూడదు.

ఉదాహరణకి ఓ సిగరెట్‌కు సంబంధించిన ప్రకటనను తీసికొందాం. ఓ యువతి తన చేతికి హేండ్‌బ్యాగ్‌ను తగిలించుకుని వయ్యారంగా నడిచి వెళ్తుంటుంది. ఇంతలో ఓ దొంగ ఆ బ్యాగ్‌ను లాక్కొని పారిపోతుంటాడు. ఈ సంఘటనను మోటారు బైక్‌మీద వెళ్తున్న ఓ వ్యక్తి చూసి దొంగను వెంబడించి, వాడిని ఆపి, చిత్తు చిత్తుగా కొడతాడు. పాపం ! ఆ దొంగ దెబ్బలకు సొమ్మసిల్లి, బిత్తరపోయి ఆశ్చర్యాన్ని ప్రకటిస్తాడు. వెంటనే మోటార్‌బైక్ వ్యక్తి జేబులో నుండి ఓ సిగరెట్‌ను తీసి, హాయిగా, తృప్తిగా తాగుతూ, విజయానికి కారణం ఈ సిగరేట్టేననే భావంతో ఓ పోజు ఇస్తాడు. అంటే ఆ సిగరెట్‌ను త్రాగితే ఎంతపెద్ద రౌడినైనా కొట్టి పట్టు నన్నమాట.

వస్త్రాల ప్రకటనలను క్రొత్త సంతలో చూపిస్తున్నారు. ఓ వ్యక్తి సిరియన్‌గా కారులో నుండి క్రిందికి దిగుతాడు. వెంటనే ఓ పిచ్చివాడు గాలిలో ప్రేలుతాడు. నడుపుతూనే రేప్‌చేయబడుతున్న అమ్మాయిని రక్షిస్తాడు. విమానంలో ప్రయాణిస్తాడు. ఆ తర్వాత స్టీమర్‌పై పైటింగ్ చేస్తాడు. తన దగ్గరవున్న మిషన్ గన్‌తో ఎదుట వారిని క్షణాలమీద కూల్చివేస్తాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నాడో మనకు అర్థంగాదు.

అమెరికాలో ఏదైనా ఒక ప్రకటనను ఇద్దరుంటే దానికి పూర్తి గ్యారంటీని ఇస్తాడు. వారుచేసిన ప్రకటన ప్రకారం వస్తువులలో నాణ్యత లేకపోయినా, దానివల్ల ఫలితం లేకపోయినా వెంటనే ప్రజలు కోర్టులో దావా చేయవచ్చు. మనం ఎన్నో విదేశీ పద్ధతులను అనుసరిస్తున్నాం. మరి ఈ విధానాన్ని మన దేశంలో ఎందుకు ప్రవేశ పెట్టకూడదు?

ప్రకటనదారులు ఏదో ప్రజలను మభ్యపెట్టో, లాభాలను గడించాలని ప్రయత్నించడం సంచిదికాదు. సహజ దోరణిలో ప్రకటనను చూడగానే లేదా చదువగానే ప్రజలు ఆకర్షితులయ్యేలా ప్రయత్నించాలి. చివ్వాల్సిన విషయాన్ని సూటిగా చెప్పాలి. అలాగే మినిమోగదారులు కూడా ప్రకటనలో వున్న విలా నిజాలను పరిశీలించి, కల్యపరీక్షచేసి, వస్తువులను కొనుగోలు చేస్తే అందరికీ మంచిది.

-చేగిరెడ్డి సత్యనారాయణరెడ్డి

(గత సంచిక తరువాయి)

22 అలసిన జయలక్ష్మి కాసేపటికి నిద్రలోకి జారినా. మనసులోని ఆలోచనలను పొరద్రోలి గట్టిగా కళ్ళుమూసుకుని తల్లి గుండెల్లో ముఖందాచుకుని ఎప్పటికో నిద్రకు చేరువయ్యింది.

మర్నాడు కాలేజీకి తయారవుతున్న కూతుర్ని ''రాళ్ళు వెళ్ళిపోతున్నట్లుగా ఈ ఒక్కరోజుకి ఇంట్లో వుండకూడదు'' అంది జయలక్ష్మి.

ఆ మాటను కాదనలేకపోయింది.

లలిత కొత్త సంసారానికి అవసరమయినవన్నీ కొంది జయలక్ష్మి. వైదేహి వారించినా వినకుండా.

అక్కా ! నాకింకో తమ్ముడున్నా బాగుండేది. మొత్తం నీఇంట్లో సామాన్లన్నిమా ఇద్దరికి స్వంతమయ్యేవి అన్నాడు నవ్వుతూ రామకృష్ణ.

''అంతకంటేనా. అలాగే వుండుంటే నత్యకి పరాయిసంబంధం వెదికే శ్రమయినా తప్పేది. తోడివున్న తమ్ముడే అల్లుడిగా రావటాన్కి ఎంతో అదృష్టం చేసుకోవాలి. అది అక్కయ్యకే దక్కింది.'' అంది జయలక్ష్మి.

''సత్యకుమాత్రం ఏంతక్కువ ఏన్నీ. నీ కాబోయే అల్లుడు దాన్ని వెతుక్కుంటూ మరీ వస్తాడు. మాడు'' అంది చిరునవ్వుతో లలిత.

''ఏం, అంత గ్యారంటీ ఇస్తున్నావు. ఎక్కడన్నా వెతికివుంటావా కొంపతీసి'' అన్నాడు రామకృష్ణ.

ఆ సమయంవస్తే ముందు ఆ పని చెయ్యవలసింది తమరే తెలుసా!'' అంది

''ఆ వెతికేది ఇల్లరికపు అల్లుడయితే మరీ శ్రేష్ఠం'' అన్నాడు అప్పుడే వచ్చిన ప్రభాకరం.

''నేనేదో అమాయకుడిని కాబట్టి మా అక్కకి ఇల్లరికం వున్నానుకానీ, బావా, లాయరుగారమ్మాయి నోటిధాటికి తట్టుకోవటంమాత్రం కష్టమే. పచ్చివాడు ఎవరోపాపం అన్నాడు'' జాలిగా ముఖంపెట్టి.

''ఒరేయి తమ్ముడు అన్యాయంరా నా కూతుర్నలా అనటం. మా అమ్మాయిని చేమకు నేవాడు బంగారువూలతో పూజచేస్తుంటాడు ఎక్కడో'' అంది జయలక్ష్మి.

''అవును మరి నేను ఆ పూజ చెయ్యలేదుకాబట్టే నా కిలాటిభార్య దొరికింది అన్నాడు లలితవైపు చూసి.

ఏం, నాకేం తక్కువట ? అని గయ్యిమంది లలిత.

హలోన్నీ ! వీళ్ళంతా ఒకేజాతిజాతుల్ కదు. బావా మనిద్దరమే పరాయి వాళ్ళం.'' అన్నాడు క్రిష్ణ.

''బావమరిదీ నన్ను వదిలెయ్యి. మవ్వుకూడా అదేజాతి.'' అన్నాడు ప్రభాకరం.

అతిదడు వకాల్ల నవ్వారు.

కానీ, సత్యమాత్రం వీళ్ళందరికి దూరంగా తన గదిలో కూర్చుంది.

మనువు క్రిష్ణ వెడుతున్నాడు అంటే బాలు దిగటం మొదలయ్యింది. కానీ అందుకు పడుద్దంగా వుందిపట్టు. వాళ్ళంతా ఎప్పుడు వెడతారు అని మనకు వేగిరపడసాగిందామెకు.

క్రిష్ణ, లలితల పరసాలు, బయటకువస్తే ఏదో దృశ్యం కంటపడుతోంది సత్యకు. గిది బయటకు రావాలంటే భాలు భయంగా వుందామెకు

''మా ఇంటికి ఎన్నిసార్లు చెప్పినా రావటం లేదు ఇప్పుడేయినా మా మామయ్యా ఇంటికి వస్తావా ?'' అనడుగుతున్న లలితవైపు తేల్లబోయి చూస్తూరకిలోపోయింది సత్య.

''నువ్వెన్నిసార్లు చెప్పినా బాలేదని లలితకు కోపం అందుకే అలా చెప్పతోంది.'' అన్నాడు భార్యని సమర్థిస్తు రామకృష్ణ

''ఈసారి కెలవలకు తప్పక వస్తుంది. కాకపోతే అది ఇంట్లో లేకపోతే మాకే బెంగగా వుంటుంది.'' అంది జయలక్ష్మి.

(ఇంకా వుంది)

లేఖలు

చండీఘర్

ఆర్యా, 7-6-86 తేదీనంపాదకీయంలో చండీఘర్‌ని పూర్తిగా పరాబాట్‌కే ఇందుకివ్వాలో అర్థం కాదని అన్నారు. పంజాబ్ నుండి హర్యానా రాష్ట్రాన్ని వేరు చేసినప్పుడు హర్యానా కోసం కొత్త ముఖ్యపట్టణం నిర్మించడానికి కొంత డబ్బు యివ్వడానికి అంతవరకూ చండీఘర్ రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా కేంద్రపాలిత ప్రాంతంగా ఉండడానికి హర్యానాకి రాజధాని ఏర్పడగానే చండీఘర్ పంజాబ్‌కి దానిగా కొనసాగుతూ ఆ రాష్ట్రంలో కలిపి వేయడానికి—శ్రీమతి గాంధీ అంగీకరించారు. అయితే అనేక కారణాల వల్ల హర్యానా స్వంత రాజధాని నిర్మించుకునే అవకాశం కలగలేదు. కొన్ని కోట్ల రూపాయలు కేంద్రం హర్యానాకి యివ్వలేక పోవడం, హర్యానా చండీగర్‌ని ఒదులుకోలేక పోవడంతో ఆ సమస్య అలా నానుతూ ఈనాటి వికృత రూపం ధరించింది. హర్యానా ఏర్పడి నప్పుడే స్థిర నిర్ణయం తీసుకుని రాజధాని సమస్య సవ్యంగా పరిష్కరించుకోక పోవడం ఇప్పుడు పంజాబ్‌లో అకాలీ ప్రభుత్వం ఏర్పడడం సమస్యను మరింత జటిలం చేసాయి.

బి. ఉదయ, ఆర్. టి. సి. రోడ్ కాకినాడ-3

తాటి కల్లు

ఆర్యా, మా గ్రామములో తాటి కల్లు గీస్తూ వుంటారు. సామాన్య ప్రజలు కష్టించి పనిచేయగా వచ్చిన డబ్బులని, ఈ కల్లు దుకాణం వారికి అర్పిం చుకుంటున్నారు. వీరు అలా డబ్బులు తగలేసుకోవటమే గాక, ఇంటిలో భార్య, పిల్లలను హింసించటము, కూడు కూడా పెట్టలేక పోవటం జరుగుతోంది. అంతే గాక తాగిన మైకంలో కారణం లేకుండానే ఎదుటి ప్రక్క ఇండ్ల వారితో తగాదాలు పెట్టుకోవటం జరుగుతుంది. తాగిన మత్తు దిగిన తరువాత పశ్చాత్తాప పడతారు. కాని మరునాడు తాగకుండా వుండలేక పోతున్నారు. పేదరికాన్ని భర్త బాధలను భరించలేని కొందరు స్త్రీలుకూడా ఈ కల్లు త్రాగటం అలవాటు చేసుకొన్నారు. మన ప్రభుత్వము దీనిపై శ్రద్ధ తీసుకొని తాటి కల్లును నిషేధించటమో లేక తాటి కల్లు అభివృద్ధిని తగ్గించటమోచేస్తేమాలాంటిమధ్యతరగతి కుటుంబీకులు కొంత వరకూ ఆనంద జీవితాన్ని గడపగలమని ఆశిస్తున్నాము.

వెల్లూటి. సత్యనారాయణ, పెనుమర్రు 534268

సమస్యల వలయంలో విద్యార్థి

ఆర్యా, నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనేకం. పరీక్షల సమయంలో రేడియోలు, మైకులు, ఇతరులవల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. రేడియోలు సౌండ్ ఎంత అధికంగా ఉంటే అంతగొప్ప అనే భావన ఉండి ఒకరిని మించి ఒకరు సౌండ్‌లు పెంచి మిగతా వారి అవహేళనకి లోనవుతున్నారు. శుభ, అశుభ కార్యక్రమాలకు మైకులు హోరు విద్యార్థులకేగ తదితరులకు కూడా ఇబ్బందిని కల్గిస్తున్న మాట వాస్తవం.

ఇక పరీక్షల విషయంలో అయా పరీక్షలనిర్వాహకులు(బోర్డులు విశ్వవిద్యాలయాలు) అవలంబిస్తున్న తీరు అందరికీ తెలిసిందే. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ప్రతి సంవత్సరం పరీక్షలను అలస్యంగానే నిర్వహిస్తున్నారు. ఈ ఈ సంవత్సరమూ అంతే. ఇంతజాప్యంగా నిర్వహించి మరలా''మార్కులు''అయాకళాశాలకు పంపడం కూడా లేటే. ఆ లేటు వల్ల పెయిల్ అయి ఉన్న విద్యార్థులు బాధపడు తున్నారు. మరలావాళ్లు పరీక్షకి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఇది ''విశ్వవిద్యాలయాలు'' ఆలోచించ వలసిన విషయం

ఇలా అనేక సమస్యల వలయాలలో చిక్కుకున్న విద్యార్థి ఏదో ఒకనాడు ''నిరుద్యోగ'' మనే రక్కసికి బలి అవక తప్పదు. ఈలోపు విద్యార్థికి ఈ సమస్యలు ఒక శిక్ష అని తప్పక పడాల్సిందే.

కె.వి.వి. సత్యప్రసాద్, పెనుమర్రు పోడూరు తాలూకా - 534268.

ఉత్తరకాండ

-యమిశిల పద్మనాభరావు

18వ సర్గ

తిష్ఠేదానీం సమీపేవన్ ప్రతియాస్యసి దుర్మతే :
అద్యత్వం నిశితైర్బాణైః ప్రేషయామి యమక్షయమ్ 13

నిలు ! నిలు ! దురాత్ముడా ! నేను కంటంలో ప్రాణంతుండగా నిన్ను ఇలా విడిచిపెడతానా ? బ్రతికి వెళ్ళగలవా ? పదునైన నా పుడరాలతో నిన్ను యమునింటికి ఇప్పుడే పంపిస్తాను నిలవరా ! నీదా '

తతశ్చరాసనం గృహ్య సాయకాంశ్చ నరాధిప :
రణాయ నిర్యయౌ క్రుద్ధః సంవర్తో మార్గమావృణోతి 14

అలా అధిక్షేపించి మరుత్త మహారాజు విల్లమ్ములను చేబూని యుద్ధానికి ముందుకి వెళ్ళగా అంతలో సంవర్తుడు అడ్డుపడ్డారు.

సోఽబ్రవీత్ స్నేహసంయుక్తం మరుత్తం తం మహామునిః
శ్రోతవ్యం యదిమే వాక్యం సంప్రహారోస్య లేశతః 15

మైత్రికి మునిసిగా చెప్పదగిన మరుత్తునితో శవభవాక్కుగా అన్నాడు. రాజా ; నామాట వినడం అనే మంచితనమే ఉన్నవాడినయితే యుద్ధం చెయ్యకూడదు.

(సశేషం)

దినఫలం

21-6-1986 శనివారం శకసం 1908 జ్యేష్ఠం 31

మేషం : ఇదివరకు చేయలేని ఒకానొక పనిని ఈ దినం కుటుంబీకులు నెరవేర్చుతారు. ధనాదాయం. వ్యాపారాన్ని లాభం. కళాకారులకు యోగం పెంపు.

వృషభం : ఉత్తమ పదవీయోగ దినం. స్థితి యందు పెంపు. దగ్గరి ఉద్యోగరీత్యా 'ప్రమోషన్' సాధ్యం. మిత్రులతో కాలమే వారో యిండికి రానున్నారు.

మిథునం : మాటకు విలువ పెరుగుతుంది. పెద్దల అనుగ్రహం. ధనవంతుల సాయం చేకూరుతుంది. కళారంగావకాశాలు కొందరకు లభ్యమవుతాయి.

కర్కాటకం : విస్మయోజనమయిన దినం. రావలసిన డబ్బు అందకపోయింది. ఒకానొక విషయంలో అపమానం జరిగిందని బాధ పడతారు.

సింహం : ఇంట శుభం జరగవచ్చు. లేక అతిథి అభ్యాగతుల ఆదరించవలసిన పరిస్థితులుంటాయి. ఉత్తరాల మూలంగా కొన్ని ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

కన్య : అధికారుల ఆదరణ, ధనవంతుల సహాయం, మిత్రవర్గం చేరటం యిత్యాదిమేళ్ళు చేకూర గల సమయం. వ్యాపారంలో మీ పరుగులకు గిరాకి. హెచ్చుగా గమనిస్తారు.

తుల : గ్రామాన్నుండి ఉత్తరాలు రానున్నాయి. కొందరకు వాని మూలంగా అనేక వ్యవహారాల తీగట్లా తెలియ గలరు. కళారంగానుకవం గలవారికి అవకాశాలు.

వృశ్చికం : మీ మూలంగా పలువురకు మేలు జరుగదని గ్రహించాలి. మీ ఎత్తుగడలు సాగిరావు. అనవసరంగా ఒకానొక విషయంలో నిరుత్సాహత కల్గుతుంది.

ధనుస్సు : పెద్దల సంపర్కం.